ఈనాడు విజయనగరం

ఆదివారం 20 ఆగస్టు 2017 | 16 పేజీలు



● సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి స్వచ్ఛ విద్యాలయ ఉత్సవాలు

● మొక్కలు నాటి దత్తత కార్యక్రమం

బడిలో.. స్వచ్ఛ ఉత్సవం

విజయనగరం అర్బన్, చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

పాఠశాలల్లో స్వచ్ఛ ఉద్యమానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. మానవ వనరుల అభివృద్ధిశాఖ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా స్వచ్ఛ పఖ్వాడ అమల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ విద్యాలయ ఉత్సవానికి సిద్ధమైంది. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి 15వ తేదీ వరకు ఉత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ప్రతి పాఠశాలలో ఉత్సవాలు నిర్వహించేలా క్షేత్రస్థాయిలో ఆదేశాలు జారీచేశారు. ఉత్సవాల నిర్వహణకు సంబంధించి స్వచ్ఛవిద్యాలయంపై తయారు చేసిన ప్రేరణాత్మక వీడియోలు, ప్రతిజ్ఞ, యూట్యూబ్‌లో ఆరురకాల పాటలు, పాఠశాలలో నిర్వహించాల్సిన రోజువారీ కార్యక్రమాల వివరాలను రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి విడుదలయ్యాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, తల్లిదండ్రుల భాగస్వామ్యంతో స్వచ్ఛ విద్యాలయం, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పాఠశాలలో వన మహోత్సవం, పరిశుభ్రత, దాతల సహకారంతో నీటి సదుపాయం కల్పించే చర్యలు తీసుకుంటారు. పిల్లల పరిశుభ్రతపై అవగాహన (మిగతా 15వ పేజీలో)

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

వివరాలు 16వ పేజీలో

సున్నాలూ.. బొమ్మలేనా..

● అసలు లక్ష్యం అల్లంత దూరం

● పూర్వ పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు ఎప్పటికో..

'న్యూస్‌టుడే' పరిశీలనాత్మక కథనం 2లో

● అమ్మ సంబరానికి ఏటా తాత్కాలిక కమిటీలతో సరి

● గతేడాది నియమిస్తూ ఉత్తర్వు వచ్చినా ప్రమాణస్వీకారం నిలుపుదల

● ఎంపికపై నేతల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడమే కారణం

● పైడితల్లి పండగ దగ్గర పడుతుండటంతో మరోసారి తెరపైకి వివాదం



పబ్బం గడిపేస్తున్నారు

ఈనాడు-విజయనగరం

పైడితల్లి అమ్మవారి పండగంటేనే ఇంటింటా పెద్ద సంబరంగా జరుపుకుంటారు. భక్తులకు ఎలాంటి లోటుపాట్లు ఎదురవకుండా నిర్వహించడానికి వందల పనులుంటాయి. ఆలయ ప్రధాన పూజారి సిరిమానుని గుర్తించింది మొదలు ఉయ్యాలకంబాల ముగిసేవరకూ పాలకవర్గానిదే పెద్దన్న పాత్ర.. అలాంటిది ఐదేళ్లుగా పైడితల్లి దేవాలయానికి పాలకవర్గం లేకుండానే తాత్కాలికంగా ఉత్సవ కమిటీల నియామకంతో పబ్బం గడిపేస్తున్నారు. గతేడాది పాలకవర్గాన్ని నియమిస్తూ జీవో విడుదలైనా రాజకీయంగా కొందరు నేతలు తమవారి పేర్లు లేవన్న కారణంతో వారితో ప్రమాణస్వీకారం చేయించకుండా నిలుపుదల చేశారు. ఈ ఏడాదీ అమ్మపండగ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఈసారైనా వేస్తారా లేక మరోసారి తాత్కాలిక ఉత్సవ కమిటీతోనే సరిపెట్టేస్తారా అన్న విషయం చర్చనీయాంశంగా మారింది.

ఉత్తరాంధ్ర ఇలవేల్పుగా భక్తులు కొలిచే పైడితల్లమ్మ దేవాలయానికి ఏటా లక్షల మంది భక్తులు వస్తుంటారు. సిరిమానోత్సవ సమయంలోనైతే ఇసుకేస్తే రాలనంత జనం విజయనగరం వీధుల్లోనే ఉంటారు. అమ్మ పండగకు ముందు సిరిమానుని గుర్తించింది మొదలు రథం సిద్ధం చేయించడం, ఆలయం వద్ద క్యూలైన్లు, చలువ పందిర్ల ఏర్పాటు, పట్టణంలో రహదారుల మరమ్మతులు, వచ్చే భక్తులకు ఆహార, పానీయాల పంపిణీ, పాసుల జారీ లాంటి అనేక నిర్ణయాలకి దేవాలయ అధికారులంతా కొందరు రాజకీయ నేతల చుట్టూనే తిరగాల్సి వస్తుంది. పైగా చాలా విషయాల్లో ఆలయ అధికారులు చెప్పినట్లుగా కిందిస్థాయిలో పనులు వేగంగా సాగడం లేదన్న విమర్శలున్నాయి. ఇంకోవైపు రాజకీయ కండువా ముసుగులో కొందరు ప్రైవేటు వ్యక్తులు రంగ ప్రవేశం చేసి అనధికారికంగానే అధికారం చెలాయిస్తున్నారన్న ఆరోపణలు సైతం వస్తున్నాయి. అదే అధికారికంగా ధర్మకర్తల మండలి నియమితమైతే ఏ పనికైనా (మిగతా 15వ పేజీలో)



ఘాతుకం

ఉన్మాద ప్రేమ పేట్రేగిపోయింది...
ప్రేమించలేదని..
ఇక ప్రేమే దక్కదని భావించింది..
తనకు దక్కనిది మరెవరికీ దక్కకూడదనుకుంది...
జాలీ, దయ మరిచింది...
మాటువేసి, కర్కశంగా దాడిచేసింది...
ఓ నిండు జీవితాన్ని అగ్నికి ఆహుతి చేసింది...
...తర్వాత తెలుసుకుంది...
తాను చేసింది తప్పని...
క్షమించరాని నేరమని..
ఆ ప్రేమే లేని లోకంలో తానెందుకని...
ప్రాణాలు విడిచింది..



రూప (పాతచిత్రం)



హరిసంతోష్

... విశాఖ, విజయనగరం జిల్లాల్లో శనివారం జరిగిన ఈ రెండు ఘటనలు సంచలనం సృష్టించాయి. ప్రేమించలేదని ఓ యువతిని యువకుడు అత్యంత దారుణంగా కిరోసిన్ పోసి హత్యచేశాడు. తర్వాత విజయనగరం పట్టణ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

వివరాలు ప్రధాన సంచికలో

కన్యాశుల్కం 125 ఏళ్ల పండగ

7లో



ఉత్సవ సందర్భంగా విద్యార్థుల నాటక ప్రదర్శన

ఎదురుచూపులు ...నిధులొస్తాయని

● తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధికి..

● రహదారుల ప్రతిపాదనలకు మోక్షమెప్పుడు?

న్యూస్‌టుడే, పార్వతీపురం

తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రత్యేక నిధులను కేంద్ర గృహమంత్రిత్వశాఖ కేటాయిస్తోంది. ఈ జాబితాలో విజయనగరం జిల్లాను కూడా చేర్చింది. ఫలితంగా పోలీసు, పరిపాలనాశాఖలు సంయుక్తంగా చర్చించుకొని పార్వతీపురం డివిజనులోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో రహదారులను అభివృద్ధి చేయడం, అవసరమైన చోట వంతెనలు నిర్మించి రహదారులను అనుసంధానించడం లక్ష్యంగా ప్రతిపాదనలు రూపొందించాయి. ఈ పనుల నిర్వహణ బాధ్యతలను రహదారులు, భవనాల శాఖకు అప్పగించారు. ఇందుకు సంబంధిన ప్రతిపాదనలు పంపించి నెలలు గడుస్తున్నా ఇప్పటికీ (మిగతా 15వ పేజీలో)





సాలూరు పట్టణం పెదకోమటిపేటలో చంద్రన్న పాఠశాల గోడలకు ఎంచెక్కా బొమ్మలు వేశారు. ఇక్కడ కూడా రూ. 50 వేలు ఖర్చు చేశారు. మూడు కేంద్రాలను ఓ చోట చేర్చారు. సరైన సౌకర్యాలు లేవు. కేవలం రంగులు వేసి మిగిలిన సౌకర్యాలు కల్పించడంలో తాత్సారం చేస్తున్నారు.

సున్నాలూ.. బొమ్మలేనా...

న్యూస్‌టుడే పరిశీలన

- అసలు లక్ష్యం అల్లంత దూరం
- పూర్వ పాఠశాలలుగా అంగన్‌వాడీ కేంద్రాలు మారేనా..
- పురపాలక సంఘాల్లో మందకొడిగా ప్రక్రియ

అంగన్‌వాడీ కేంద్రాల సేవలను మరింత పటిష్ఠం చేసేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా పట్టణాల్లో ఉన్న వాటిని కార్పొరేట్ బడులుగా కనిపించేలా చేయాలని లక్ష్యం పెట్టుకున్నారు. మూడు, నాలుగు కేంద్రాలను ఓ చోటకు మార్చి చంద్రన్న ప్రీ పాఠశాలలుగా మార్చారు. వీటికి అన్నిరకాల హంగులు కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. పిల్లలను ఆకట్టుకునే విధంగా గోడలపై బొమ్మలతోపాటు కుర్చీలు, టీవీలు ఇలా అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలన్నది ఆలోచన. ఈ పనులపై విమర్శలు వినిపస్తున్నారు. అనవరమైన వాటికి ప్రాధాన్యత ఇచ్చి అవసరమైన పనులు పక్కన పెట్టేస్తున్నారన్న అభియోగాలు ఉన్నాయి. కొన్నిచోట్ల విలీన ప్రక్రియ మందకొడిగానే ఉంది. పురపాలకసంఘాల్లో చంద్రన్న పాఠశాలల తీరు ఇలా ఉంది.

– న్యూస్‌టుడే, బొబ్బిలి

భాగస్వామ్యం మరుస్తున్నారు

చంద్రన్న పాఠశాలను ప్రజాభాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఐసీడీఎస్, పురపాలక అధికారులు ఈవిషయాన్ని మరచిపోతున్నారు. స్వచ్ఛంద సంస్థలు, వ్యాపారసంస్థలు కలసి పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పించుకోవాల్సి ఉంది. కానీ నేరుగా పురపాలక సాధారణ నిధుల నుంచి కేటాయింపులు చేశారు. రంగులకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇతర సౌకర్యాలు కల్పించడంలేదు. కేంద్రాలకు టీవీ, కుర్చీలు ఇతర సౌకర్యాలన్నీ దాతల నుంచి సమకూర్చుకోవాలి. ఇది ఎక్కడా జరగడంలేదు. దీనివలన చంద్రన్న పాఠశాలల ఆశయం గాడితప్పుతుంది.



సాలూరు పట్టణం వెంకటేశ్వరకాలనీలోని చంద్రన్న ప్రీ పాఠశాల కోసం ఈభవనాన్ని సిద్ధం చేశారు. రంగుల కోసం రూ. 50వేలు ఖర్చుచేశారు. ఫ్యాన్లు, మరుగుదొడ్లు వంటివి కల్పించాలి. మూడు కేంద్రాల పిల్లలను ఇందులో విలీనం చేశారు. ఆ స్థాయిలో సౌకర్యాలు లేవు.



పార్వతీపురం పట్టణం జగన్నాధపురంలో చంద్రన్న పాఠశాలను ఏర్పాటు చేశారు. సుమారు రూ. లక్ష వెచ్చించి గోడలపై బొమ్మలు, సున్నాలు వేశారు. తాత్కాలికంగా బొమ్మలు అతికించడంతో అవి ఊడిపోతున్నాయి. ఉమ్మితడిగానే అక్కడ పనులు చేపట్టినట్లుగా ఉంది. మరుగుదొడ్లు, విద్యుత్తు వంటి సదుపాయాలు లేవు.

విజయనగరం: ఇంకా నత్తనడక

39 అంగన్‌వాడీ కేంద్రాలను 19 చంద్రన్న ప్రీ పాఠశాలలుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో ఎనిమిది పాఠశాలను సిద్ధం చేశారు. ఒక్కో చోట రంగులు, ఇతర సౌకర్యాలు కల్పించేందుకు రూ. 50వేలు చొప్పున నిధులు కేటాయించారు. ఇంకా పనులు పూర్తికాలేదు. కేంద్రాలు పాతస్థానంలోనే నడుస్తున్నాయి. ఇప్పటికే ఈప్రక్రియ పూర్తికావాల్సి ఉన్నా ఆచరణలో ముందుకు వెళ్లడంలేదు. మిగిలిన చోట్ల పాఠశాలలు ఏర్పాటుచేసేందుకు అద్దెకు భవనాలు దొరకడంలేదని అధికారులు చెప్పుకొస్తున్నారు.

పార్వతీపురం: ప్రారంభం కాకముందే ఊడిపోతున్నాయి

57 అంగన్‌వాడీ కేంద్రాలను 10 పాఠశాలలుగా మార్చేందుకు ప్రతిపాదనలున్నా నాలుగే సిద్ధం చేశారు. ఇక్కడ చేపట్టిన పనులపై విమర్శలు వస్తున్నాయి. జగన్నాధపురం పాఠశాలకు సున్నాలు వేసి గోడలపై బొమ్మలు అతికించారు. ఇవి స్టిక్కర్లు కావడంతో ఊడిపోతున్నాయి. లోపల వేసిన బొమ్మలు కూడా రాలిపోతున్నాయి. ఇందిరా కాలనీలో పాఠశాలలో కూడా ఇదే పరిస్థితి. సిద్ధమైన వాటిలో మౌలిక సదుపాయాలు అంతంతమాత్రంగానే ఉన్నాయి మరుగుదొడ్లు, నీటి వసతి లేదు. వంట గదులు కూడా లేవు.

సాలూరు: ఇక్కడ పరిస్థితి వేరు

సాలూరు పురపాలకసంఘంలో 102 కేంద్రాలను 34 పాఠశాలలుగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. సౌకర్యాల కల్పనకు ఒక్కో పాఠశాలకు రూ. 50వేల నిధులు కేటాయించారు. ఇంతవరకు 15 ప్రారంభించారు. మిగిలిన వాటికి అద్దె భవనాలు వెతకాల్సిఉంది. వీటిలో కొన్ని పురపాలక బడుల్లోనే తెరిచారు. వాటికి సున్నాలు వేసి, బొమ్మలు అతికించారు. మరగుదొడ్లు, తాగునీటి వసతి కల్పనలో తాత్సారం చేస్తున్నారు. విలీనం మందకొడిగానే ఉంది. పాఠశాలలకు టీవీలు, ఫర్నిచర్ కావాలి. దాతల కోసం అన్వేషణ చేస్తున్నట్లు అధికారులు చెపుతున్నారు.

బొబ్బిలి: కౌన్సిల్లో నిలదీత

104 అంగన్‌వాడీ కేంద్రాలను 29 పాఠశాలలుగా మార్చేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా నాలుగు చోట్ల పురపాలక బడుల్లోనే వీటిని ఏర్పాటు చేశారు. మరో ఏడు కేంద్రాలను ప్రైవేటు బడుల్లో ప్రారంభించారు. హంగులు కల్పించేందుకు ఒక్కో పాఠశాలకు రూ. 1.50లక్షలు కేటాయించారు. నిధుల కేటాయింపులపై అభియోగాలు ఉన్నాయి. ఆస్థాయిలో నిధులు ఖర్చుకావని కౌన్సిలర్లే ఆరోపిస్తున్నారు. కొన్నిచోట్ల లైట్లు, ఫ్యాన్లు అమర్చినా విద్యుత్తు సౌకర్యం లేక అవి తిరగడంలేదు. ఈ పాఠశాలలకు సౌకర్యాల కల్పనపై ఇటీవల పురపాలక కౌన్సిల్ సమావేశంలో కూడా చర్చ జరిగింది. అధికారుల తీరుపై కౌన్సిలర్లు మండిపడ్డారు.



బొబ్బిలి పట్టణం నేతాజీ పాఠశాలలోని చంద్రన్న ప్రీ పాఠశాలను ఏర్పాటుచేశారు. ఇక్కడ గోడలపై చక్కని బొమ్మలు వేశారు. రెండు గదుల్లో పంకాలు, దీపాలు ఏర్పాటు వేశారు. విద్యుత్తు సదుపాయం లేక అవి పనిచేయడంలేదు. రూ. 1.50 లక్షల వరకు ఖర్చు చేశారు. రంగులకే ప్రాధాన్యత కల్పించారు. మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.



బొబ్బిలిలోని సంగంవీధి పాత భవనంలో చంద్రన్న పాఠశాలను ఏర్పాటుచేశారు. ఇక్కడ రెండు గదులు ఉన్నాయి. ఇందులో మూడు కేంద్రాలను విలీనం చేశారు. ఒక గదిని వంటశాలగా వినియోగిస్తున్నారు. గోడలపై బొమ్మలు వేశారే తప్ప ఇతర సౌకర్యాలు కల్పించలేదు. విద్యుత్తు సదుపాయం లేదు. ఏర్పాటు చేసిన ఫ్యాన్లు తిరగడంలేదు. పిల్లలకు మరుగుదొడ్లు లేవు.



పార్వతీపురం పట్టణం ఇందిరాకాలనీని చంద్రన్న పాఠశాల ఇది. మూడు కేంద్రాలను ఇక్కడ విలీనం చేశారు. రంగులు వేసి పాఠశాలను ప్రారంభించారు. సుమారు 180 మంది పిల్లలు ఉండడంతో స్థలాభావ సమస్య ఉంది. మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయం కూడా లేదు.



ఈ చిత్రం చూస్తే ఔరా అనిపిస్తోంది. లోపల హంగులు కల్పించి పాఠశాలకు వెళ్లే రహదారిని మాత్రం బాగు చేయకుండా వదిలేశారు. చినుకుపడితే పాఠశాల ముందు నీరు చేరి చెరువుగా కనిపిస్తోంది. ఇలా ఉంటే పిల్లలు ఎలా వెళ్లగలరో వేరేగా చెప్పనవసరంలేదు. ఇది బొబ్బిలి పట్టణం సంగంవీధి పాఠశాల వద్ద పరిస్థితి.

సమన్వయంతో సౌకర్యాలు కల్పిస్తాం

ప్రస్తుతం పురపాలకసంఘాల నిధులతోనే సౌకర్యాలు కల్పిస్తున్నాం. అంతా పారదర్శకంగానే చేస్తున్నారు. అవసరమైన పనులకే నిధులు ఖర్చు చేస్తున్నారు. దీనిపై జిల్లామంత్రి సుజయ్‌కృష్ణరంగారావు కూడా తరచూ సమీక్షలు నిర్వహిస్తున్నారు. పూర్తిస్థాయిలో చంద్రన్న పాఠశాలలు ఏర్పాటు కావాల్సి ఉంది. అనుకున్న లక్ష్యాన్ని చేరవ అయ్యేందుకు కృషిచేస్తాం. పురపాలక కమిషనర్లు, ఐసీడీఎస్ పీఓలతో మాట్లాడి ఈపనులు వేగవంతం అయ్యేందుకు కృషి చేస్తాను.

–రాబర్ట్స్, ఐసీడీఎస్, పథక సంచాలకులు



విజయనగరం పట్టణంలోని నాగోజిపేట అంగన్వాడీ కేంద్రం విలీనానికి ప్రతిపాదించినా పాత భవనంలోనే కొనసాగుతోంది.



శిక్షణకు హాజరైన అభ్యర్థులు

వాయుసేనలో ఎంపికలకు ప్రత్యేక శిక్షణ

పార్వతీపురం, న్యూస్‌టుడే: భారత వాయుసేనలో ఉద్యోగాలకు ఎంపిక పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ముందస్తుగా శిక్షణాకార్యక్రమాన్ని నిర్వహించేందుకు పార్వతీపురం ఐటీడీఏ నిర్ణయించింది. ఇందులో భాగంగా శనివారం పార్వతీపురంలోని గిరిజన యువశిక్షణాకేంద్రంలో ఎంపికలు నిర్వహించారు. మొత్తం 195 మంది అభ్యర్థులను ప్రత్యేక శిక్షణకు గుర్తించగా... వీరిలో 28 మంది గిరిజన అభ్యర్థులు, 29 మంది ఎస్సీ, 134 మంది బీసీ, నలుగురు ఇతర సామాజి వర్గాలకు చెందిన వారు ఉన్నారు. ఎంపికైన వీరికి ఈనెల 20 నుంచి సెప్టెంబరు 8 వరకు శిక్షణ ఇస్తారు. శిక్షణ కాలంలో భోజన, వసతి సౌకర్యాలతో పాటుగా ట్రాక్‌సూట్లు, ఒక జత బూట్లు, స్టడీ మెటీరియల్ అందజేయనున్నారు. ఈ ఎంపిక కార్యక్రమంలో ఛాముండేశ్వరరావు, డీపీఎం జాబ్స్ ఆదయ్య, పార్వతీపురం వైటీసీ ప్రబంధకుడు ప్రశాంత్‌కుమార్, షన్ముఖరావు పాల్గొన్నారు.

కశ్యప పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

విజయనగరం కోట, న్యూస్‌టుడే: అర్హులైన పేద బ్రాహ్మణలకు పింఛన్లు మంజూరు చేసేందుకు కశ్యప పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా సమన్వయకర్త పేరిరామయ్య పంతులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 60 సంవత్సరాలు నిండిన వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు. తెల్లరేషన్, ఆధార్‌కార్డులు తప్పనిసరిగా ఉండాలన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా 18001083579, 94404 19155 నంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

జాలి లేని మొగుడు!

● గర్భవతి అయిన భార్యను తన్నిన పోలీసు ● పెద్దల సమక్షంలోనే ఘటన

విజయనగరం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: శాంతిభద్రతలను పరిరక్షించే వ్యవస్థలో ఉద్యోగి అతను. ఎవరైనా ప్రజలపై దాడి చేస్తే కాపాడాల్సిన వ్యక్తే భార్య పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. కలసిమెలసి కాపురం చేయాల్సిన భార్యను వేధింపులకు గురి చేయడమే కాక, గర్భంతో ఉందనే జాలి కూడా లేకుండా బూటు కాలితో తన్ని తన శాడిజాన్ని అందరి ముందు బయట పెట్టాడు. బాధితురాలు, గ్రామీణ స్టేషన్ పోలీసుల కథనం ప్రకారం.. విశాఖపట్నం ఆశీలుమెట్ట ప్రాంతంలో సంపత్‌నగర్ కాలనీకి చెందిన జీవీఎంసీ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పి. రామకృష్ణారావు, మాణిక్యం దంపతుల కుమార్తె సునీతకు, విజయనగరం బీసీ కాలనీకి చెందిన విశ్రాంత కానిస్టేబుల్ ఇప్పిలి అప్పారావు కుమారుడు వెంకటేష్‌కు గత ఫిబ్రవరిలో వివాహం జరిగింది. వెంకటేష్ ప్రస్తుతం గుంటూరు మంగళగిరి ఆరో ఏపీ ఎస్పీ బెటాలియన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. పెళ్లయి పదిరోజులు గడిచిన తర్వాత సునీత తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల నుంచి గాని ఫోన్ వస్తే సహించేవాడు కాదు. ఈ విషయమై ఓసారి ప్రశ్నిస్తే అమ్మాయిని తీసుకెళ్లిపోండంటూ చెప్పడంతో తల్లిదండ్రులు మిన్నకుండిపోయారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సునీత వద్ద వివరాలు తీసుకుంటున్న పోలీసులు

ఓ రోజు సునీత తన తల్లిదండ్రులకు ఫోన్ చేసి తనను చిత్రహింసలకు గురి చేస్తున్నాడని రోదించడంతో తల్లిదండ్రులు వచ్చి అడిగితే తల బిరుసు సమాధానం చెప్పడంతో విషయం పెళ్లి పెద్దల వద్దకు వెళ్లింది. వారు ఇరువర్గాలకు సర్ది చెప్పి రాజీ చేసి పంపించారు. కొద్దిరోజులు బాగానే ఉన్నారు. ఇంతలో సునీత గర్భం దాల్చింది. అయితే మధ్యలో పిల్లలు వద్దని అబార్షన్ చేయించుకోవాలంటూ మాటలతో వేధించేవాడు. ఇందుకు వెంకటేష్ కుటుంబ సభ్యుల సహకారం అందించేవారు. ఇంతలో ఆషాడం రావడంతో సునీత పుట్టింటికి వెళ్లింది. అతని వైఖరిలో మార్పు రాలేదని సునీత తల్లిదండ్రులు పెద్దలను ఆశ్రయించారు. శుక్రవారం ఇరు కుటుంబ సభ్యులతో బీసీ కాలనీలో పెద్దలు సమావేశమై మాట్లాడుతుండగా, వెంకటేష్ కేకలు వేసుకుంటూ వచ్చి సునీత కడుపుపై కాలితో తన్ని అడ్డుకున్న వారిపై సైతం దాడి చేశాడు. కింద పడిపోయిన సునీత కడుపు నొప్పితో విలవిల్లాడుతుండగా అక్కడున్న వారంతా కేంద్ర ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ ఘటనపై బాధితురాలు తండ్రి రామకృష్ణారావు మాట్లాడుతూ ఇచ్చిన కట్నం విషయంలోనే పెళ్లి మండపంలో వాగ్వాదానికి దిగాడని, కట్నం సరిపోలేదని, తీసుకు రమ్మని వేధింపులకు గురి చేసేవాడని, ఎవరితో మాట్లాడినా ఒప్పుకునే వాడు కాదని, శాడిస్టుగా ప్రవర్తించేవాడని ఆరోపించారు. ఈ ఘటనపై గ్రామీణ స్టేషన్ పోలీసులు కేసు నమోదు చేశారు.



వెంకటేష్
(పాత చిత్రం)

వివాహితపై అత్తింటివారి వేధింపులు

హత్యాయత్నంపై పోలీసులకు ఫిర్యాదు

పార్వతీపురం పట్టణం/ గరుగుబిల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: పెళ్లయి మూడేళ్లు అవుతోంది.. ఏనాడు భర్త సరిగా చూడలేదు. వరకట్న వేధింపులు భరిస్తూ వస్తున్నా.. ఇప్పుడు ఏకంగా హతమార్చేందుకు ప్రయత్నించారంటూ గరుగుబిల్లి మండలం తుసిరామినాయుడు వలసకు చెందిన చింత గౌరీశ్వరి కన్నీటి పర్యంతమైంది. శనివారం భర్త, అత్త, ఆడపడుచు కలసి తన పీక నిలిమి హత్యాయత్నం చేశారని, ఓపిక తెచ్చుకొని తల్లిదండ్రులకు ఫోను చేయగా వారు వచ్చి ఆసుపత్రిలో చేర్పించారని బాధితురాలు చెబుతోంది. ఇందుకు సంబంధించి అవుట్‌పోస్టు పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. పార్వతీపురం మండలం పెదబొండపల్లికి చెందిన గౌరీశ్వరికి తులసిరామినాయుడువలసకు చెందిన గౌరినాయుడుతో 2015లో వివాహమైంది. ఆర్మీలో పనిచేస్తున్న ఇతను భార్యతో కలసి ఇటీవలే స్వగ్రామం వచ్చాడు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. శనివారం ఉదయం గౌరినాయుడు భార్యను చేతితో గిచ్చి ఇంకా లేవలేదేమీ... పాప బారసాల చేయాలని చెప్పాడు. బారసాల ఉన్నట్లు తనకు తెలియదని, ఇప్పుడు చెపితే ఎలా అంటూ భార్య గౌరీశ్వరి అడగడంతో గదాయించాడు. దీనిపై భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. అత్త, ఆడపడుచు సహాయంతో గది తలుపులు వేసి తన పీక నులిమారంటూ బాధితురాలు చెబుతోందని హెచ్‌సీ భాస్కరరావు తెలిపారు. కొంత సేపటికి తేరుకున్న గౌరీశ్వరి ఫోను చేయగా తల్లిదండ్రులు వచ్చి ఆమెను ఆసుపత్రికి తరలించారన్నా. పెళ్లనయినప్పటి నుంచి వేధిస్తున్నారని, తనకు రక్షణ కల్పించాలని బాధితురాలు చెబుతోందని చెప్పారు. ఈ విషయాన్ని భర్త గౌరునాయుడు వద్ద ప్రస్తావించగా బారసాల విషయంలో గొడవైందని, అంతే తప్ప దాడి చేశామనడం వాస్తవం కాదన్నారు. తొలుత నుంచి అత్తవారింటితో సఖ్యత లేదని, అందుకే బారసాలకు పిలవలేదని చెప్పుకొచ్చారు. ఈ సంఘటనపై అవుట్ పోస్టు పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు.



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గౌరీశ్వరి

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 90; డ్రెస్‌డ్: 150; స్కిన్‌లెస్: 160; వెన్‌కాబ్: లైవ్: 93; డ్రెస్‌డ్: 130; స్కిన్‌లెస్: 153, సుగుణ: లైవ్ 90; డ్రెస్‌డ్: 131; స్కిన్‌లెస్: 153.

కొడుకు పట్టించుకోవడం లేదని కోర్టు వరకు వెళ్లి..

అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిన వృద్ధుడు

ఈ వృద్ధుని పేరు గుంట వీరయ్య. గరుగుబిల్లి మండలం వల్లరగుబడ. వయసు మీదపడింది. కొడుకున్నా ఆదరణ కొరవడింది. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. విరేచనాలు అవుతున్నాయి. బాధ తట్టుకోలేకపోయాడు. శనివారం పార్వతీపురంలో న్యాయమూర్తికి గోడు వినిపించుకోవాలని బయలు దేరాడు. కోర్టువద్దకు చేరేసరిక కళ్లుతిరిగి సొమ్మసిల్లి పడిపోయాడు. కోర్టు సిబ్బంది ఇతని పరిస్థితి గమనించి సమాచారం ఇవ్వగా 108 వాహన సిబ్బంది వచ్చి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఉదయం 11గంటలకు ఆసుపత్రి చేరే సరికి అధిక రక్తపోటుతో పాటు జ్వరంతో వణికిపోతున్న వీరయ్యకు వైద్యసిబ్బంది సేవలంచగా. .సాయంత్రానికి కాస్త కోలుకున్నాడు. రోగి వద్ద సహాయకులు ఎవరైనా ఉంటే బాగుంటుందని అడిగితే కొడుకున్నాడు.. ఇంటి వద్దే పట్టించుకో లేదు.. ఇక్కడకు వస్తాడా అంటూ వృద్ధుడు కన్నీటి పర్యంతమయ్యాడు. సాయంత్రం 6గంటల వరకు అయినవారు ఎవరూ రాలేదు. వృద్ధాప్యంలో కాళ్లకి, చేయికి అవుతారని కొడుకుల్ని కంటాం.. ఇలా చేస్తారని అనుకుంటామా అంటూ బాధపడుతున్న అతని పరిస్థితి చూసిన వారు నిట్టూర్పు విడుస్తున్నారు.

-న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం



ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరయ్య

మద్యం దుకాణం మూసివేయాలంటూ మహిళల ధర్నా





మద్యం దుకాణం మూసివేయాలంటూ ధర్నా చేస్తున్న మహిళలు, బోర్డును తొలగిస్తున్న మహిళలు

సాలూరు, న్యూస్‌టుడే: సాలూరు పట్టణం వెంకటేశ్వర కాలనీ శివారులో మద్యం దుకాణం తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం మహిళలు దుకాణం ముందు ధర్నా చేశారు. దుకాణానికి ఎలా అనుమతులు ఇచ్చారంటూ పోలీసు, ఆబ్కారీ శాఖ అధికారులను నిలదీశారు. ఆవరణలోకి చొచ్చుకెళ్లే ప్రయత్నం చేయడంతో పోలీసులు అడ్డుకున్నారు. అయినా కొంతమంది లోపలికి వెళ్లి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మందుబాబులు మద్యం సేవించి అటుగా వచ్చే మహిళలు, విద్యార్థులతో అసభ్యకరంగా మాట్లాడుతున్నారని, ఇటువైపు రావడానికే భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పరిసరాల్లో ఇళ్ల వద్ద తాగుతున్నారని, తలుపులు కొడుతున్నారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఇక్కడ మద్యం విక్రయాలకు ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని, అప్పటివరకు ఏం చేసినా చట్ట వ్యతిరేకమవుతుందని పోలీసులు సూచించారు. బంగారమ్మపేట, కూర్మరాజుపేట, వెంకటేశ్వరకాలనీకి చెందిన మహిళలు తరలివచ్చారు. వీరికి స్ఫూర్తి మహిళా సంఘం అధ్యక్షురాలు బి.రాధ, సంఘ ప్రతినిధులు మద్దతు తెలిపారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా సాలూరు గ్రామీణం, పాచిపెంట, రామభద్రపురం ఎస్సైల ఆధ్వర్యంలో సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

విద్యుదాఘాతానికి మహిళ మృతి

బాడంగి(రామభద్రపురం), న్యూస్‌టుడే: బాడంగి మండలం వీరసాగరంలో శనివారం విద్యుదాఘాతానికి మహిళ ఒకరు మృతి చెందారు. పోలీసుల సమాచారం మేరకు.. వీరసాగరం గ్రామానికి చెందిన కొల్లిఅప్పలనరసమ్మ(45)పొలంలో ఎరువు వేసుకొని ఇంటికి వచ్చి తడిబస్తాలు ఆరబెడుతుండగా పక్కనే ఉన్న విద్యుత్తు తీగ తగిలి మృతి చెందింది. ఆమెకు భర్త సూర్యనారాయణ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అప్పలనరసమ్మ మృతదేహాన్ని బాడంగి సీహెచ్‌సీలో పోస్టుమార్టంకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు బాడంగి ఎస్‌ఐ రవికుమార్ తెలిపారు.

మంత్రిపై ఫిర్యాదు

వేపాడ, న్యూస్‌టుడే: రాష్ట్ర మార్కెటింగు శాఖా మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీ, ఎస్టీలను కించపరిచారంటూ ఎ.పి.దళిత కూలీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడి అచ్చారావు తదితరులు వల్లంపూడి పోలీసులకు, వేపాడ తహసీల్దారు వి.పద్మావతికి శనివారం ఫిర్యాదు చేశారు. ఆయనపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలంటూ డిమాండు చేశారు. బి.రమణ, కె. అంజన, మరియదాసు, ఎ.అప్పారావు, బి.ముత్యం, పి.తాతారావు, జి. రాంబాబు, డి.అప్పారావు ఉన్నారు.



పట్టణంలో సినిమాలు

● **ఎస్.కోటలో..** శ్రీనివాస: నేనే రాజు నేనే మంత్రి వెంకటేశ్వర: జయ జానకి నాయక ● **కొత్తవలసలో..** శ్రీజయా(ఏసీ డీటీఎస్): నేనే రాజు నేనే మంత్రి, శ్రీలక్ష్మీనరసింహ(ఏసీ డీటీఎస్): జయ జానకి నాయక, **రాజా** సినీమాక్స్(ఏసీ డీటీఎస్): ఆనందో బ్రహ్మ

శృంగవరపుకోట

కూరగాయల ధరలు

శృంగవరపుకోట గ్రామీణం, న్యూస్‌టుడే: ఎస్.కోట బజారులో శనివారం నాటి కూరగాయల ధరలిలా ఉన్నాయి.(కిలో రూ.లలో) టమాటా(సంకర): 70, టమాటా(దేశవాళి): 70, క్యారెట్: 30, అరటి(3): 20, కాకర: 25, బెండ: 30, వంగ(తెలుపు): 35, వంగ(నలుపు): 35, క్యాబేజీ: 30, దొండ: 30, బంగాళదుంప: 20, ఉల్లి(చిన్నవి): 30, పచ్చిమిర్చి: 40.

ఖాళీగా వదిలేశారు

● వృథాగా విలువైన వసతిగృహ భవనాలు
● పాడుచేస్తున్న ఆకతాయిలు ● అధికారులు పట్టించుకుంటే మేలు



అలమండ ఎస్సీ వసతిగృహంలో తలుపులు తీసివేసిన ఆకతాయిలు

ఖాళీగా ఉన్న వసతి గృహ భవనాల వివరాలు ఇలా ఉన్నాయి.

మండలం	వృథాగా ఉన్న వసతిగృహాలు
జామి	02
వేపాడ	01
ఎల్.కోట	03

జామి, న్యూస్‌టుడే: ఇటీవల పలు వసతిగృహాలు మూసివేశారు. ఇక్కడి విద్యార్థులను వేరొక వసతిగృహాలకు తరలించారు. దీంతో లక్షలాది రూపాయల విలువ చేసే భవనాలు వృథాగా మారాయి. ఖాళీగా ఉండడంతో వీటిని ఆకతాయిలు పాడు చేస్తున్నారు. నియోజకవర్గంలోని జామి మండలంలో జామి ఎస్సీ బాలికల, అలమండ ఎస్సీ బాలుర వసతిగృహాలు ఉన్నాయి. వీటిని మూసివేసి ఇక్కడి విద్యార్థులను సమీపంలో గల వసతిగృహాలకు తరలించారు. దీంతో ఈ భవనాలు సంవత్సర కాలంగా వృథాగా మారాయి. వీటిని ఆకతాయిలు పాడు చేస్తున్నారు. జామి ఎస్సీ వసతిగృహం జన సంచారంతో కొంతమేర బాగుంది. అలమండ ఎస్సీ బాలుర వసతిగృహం గ్రామ శివారున ఉండడంతో ఆకతాయిల ఇష్టారాజ్యంగా తయారైంది. భవన కిటికీలు తలుపులు తీసివేశారు. మందుబాబులకు నిలయంగా తయారైంది. ఎల్.కోట మండలంలో ఎల్.కోట బి.సి., చందులూరు ప్రత్యేక, కళ్లేపల్లి బి.సి. బాలురు, గంగుపూడి ఎస్సీ బాలురు వసతిగృహాలు మూసివేయడంతో భవనాలు వృథాగా ఉన్నాయి. వేపాడ మండలంలో బి.సి. బాలుర వసతిగృహం మూసివేశారు. ఎస్.కోట మండలంలో ధర్మవరం ఎస్సీ వసతిగృహం మూసివేసినా అందులో అదే గ్రామంలో అద్దె భవనంలో ఉంటున్న బి.సి. వసతిగృహానికి మార్పుచేశారు. దీంతో లక్షలాది రూపాయల విలువ చేసే ఈ భవనాలు వృథాగా ఉన్నాయి. ఇవి మందుబాబులు, అకతాయిలకు అడ్డాగా మారాయి.

కలెక్టరు ఆదేశాలు

ఏఏ మండలాల్లో ఎన్ని వసతిగృహాలు వృథాగా ఉన్నాయి, వాటి పరిస్థితి ఏమిటి, మరమ్మతుకు ఎంత ఖర్చవుతుందనే విషయాలపై ఆరాతీసి నివేదిక సమర్పించాలని ఇటీవల కలెక్టరు స్థానిక తహసీల్దారులను ఆదేశించారు. ఈ మేరకు జామి, అలమండ గ్రామాల్లో ఎస్సీ వసతిగృహాలను జామి తహసీల్దారు ఆనందరావు సర్వేచేసి వీటి పరిస్థితిపై నివేదికగా సమర్పించారు. మిగిలిన మండలాల్లో సైతం సంబంధిత తహసీల్దారులు ఆయా భవనాల పరిస్థితిపై నివేదికలు సమర్పించారు. ఇప్పటికైనా వీటికి మోక్షం కలుగుతుందో లేదో చూడాలి.

"జామి మండలంలో జామి, అలమండ వసతిగృహాలు ఖాళీగా ఉన్నాయి. వీటి పరిస్థితిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించాం. నివేదికను కలెక్టరుకు సమర్పించాం."
– ఆనందరావు, తహసీల్దారు, జామి



జామిలో వృథాగా ఉన్న ఎస్సీ బాలికల వసతిగృహం

మొక్కలు నాటారు

'ఈనాడు' కథనానికి స్పందన

పెదఖండేపల్లి(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని పెదఖండేపల్లి రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమానికి శనివారం శ్రీకారం చుట్టారు. 'గోతులు తీశారు.. మొక్కలు మరిచారు' శీర్షికన ఇటీవల 'ఈనాడు'లో కథనం వచ్చిన సంగతి తెలిసిందే. దీనికి స్పందించి తీసిన గోతులలో మొక్కలు నాటేందుకు సిద్ధమైనట్లు వెలుగు ప్రాజెక్టు ఏపీఎం అప్పలనాయుడు చెప్పారు. పెదఖండేపల్లిలో కిలోమీటరు మేర రహదారికి ఇరువైపులా 400 మొక్కలు నాటించినట్లు పేర్కొన్నారు. మండలంలో సుమారు వంద కిలోమీటర్ల మేర మొక్కలు నాటిస్తామన్నారు. వెలుగు జిల్లా అధికారులు మార్టిన్, రాధాకృష్ణ, సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

గొర్రెలు మృత్యువాత

కొత్తవలస, న్యూస్‌టుడే: విశాఖపట్నం-అరకు రాష్ట్ర రహదారిలో కొత్తవలస కేజీబీవీకి సమీపంలో శనివారం లారీ ఢీకొని అయిదు గొర్రెలు మృతి చెందినట్లు ఎస్.ఐ. ప్రశాంతకుమార్ విలేకరులకు చెప్పారు. జామి మండలం రామభద్రపురం అగ్రహారం నుంచి మేపుకోసం గొర్రెలను తోలుకు వస్తుండగా కొత్తవలస నుంచి ఎస్.కోట వైపు వెళ్తున్న లారీ ఢీకొని ఈ సంఘటన చోటుచేసుకుందని తెలిపారు. గొర్రెలకాపరి పిల్లల ఎర్రినాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఇసుక ట్రాక్టరు స్వాధీనం

జామి, న్యూస్‌టుడే: విజినిగిరి గోస్తనీనది నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టరును శనివారం జామి ఎస్.ఐ. ఎస్.రాజు ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. ఈ ట్రాక్టరును పోలీసు స్టేషనుకు తరలించారు.

ఎల్.కోటలో 'ఈనాడు'

★ ఆదివారం ఉదయం 10 గంటలకు లక్కవరపుకోటలో చంద్రన్న బీమా మంజూరు ఉత్వర్వులను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి బాధిత కుటుంబీకులకు అందజేస్తారని వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు తెలిపారు.

★ రంగారాయపురం గ్రామంలో ఆదివారం విద్యుత్తు బిల్లులు వసూలు చేస్తామని బిల్లు కలెక్టరు జి.రామకృష్ణ తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి వినియోగదారులకు అందుబాటులో ఉంటానన్నారు. మధ్యాహ్నం ఎల్.కోట విద్యుత్తు ఉపకేంద్ర కార్యాలయంలో వినియోగదారులకు అందుబాటులో ఉంటానన్నారు.

- లక్కవరపుకోట, న్యూస్‌టుడే

ఉప కారాగారం పరిశీలన

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణంలోని ఉప కారాగారాన్ని శనివారం సాయంత్రం స్థానిక న్యాయమూర్తి డి.విజయ్‌గౌతమ్ పరిశీలించారు. న్యాయవాదులతో కలిసి ఖైదీలతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, సమస్యలపై ప్రశ్నించారు. న్యాయ సహాయం కావాలంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఖైదీల వారీగా మాట్లాడి వివరాలు నమోదు చేసుకున్నారు. ఈయన వెంట లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది పి.వి.రమణమూర్తి, న్యాయవాదులు బి.త్రిమూర్తులు, బి.వి.ఎస్.రామారావు, ఎం.అనూరాధ, జైలు సూపరింటెండెంటు ఉదయ్‌భాస్కర్, ఉన్నారు.



ఖైదీలతో మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయ్‌గౌతమ్

బాధిత కుటుంబానికి సహాయం అందజేత

దత్తి(కొత్తవలస), న్యూస్‌టుడే: ఈ నెల 14వ తేదీన దత్తి ప్రాంతంలో పిడుగుపడి మృతి చెందిన పెదిరెడ్ల అప్పలనరసమ్మ కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.5 వేలు నగదు శనివారం అందజేశారు. అప్పన్నపాలెం పంచాయతీ పెద్ద, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు తిక్కాన చినదేముడు చేతుల మీదుగా మృతురాలి కొడుకు అప్పారావుకి వెలుగు సిబ్బంది ఈ మొత్తాన్ని అందజేశారు. వెలుగు ఏపీఎం ఉమామహేశ్వరరావు ఉన్నారు. ఈమె తెదేపా సభ్యురాలుగా ఉన్నారని, పార్టీపరంగా బీమా అందుతుందని తెదేపా మండల శాఖ అధ్యక్షులు కోళ్ల వెంకటరమణ(శ్రీను) తెలియజేశారు. తెదేపా నాయకులు గొంప దుర్గాఉమేష్, తెలుగు యువత అధ్యక్షులు రమేష్, కొత్తవలస పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కనకాల శివ ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ఎస్.కోట పట్టణానికి చెందిన ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అకాడమీకి చెందిన ఇద్దరు క్రీడాకారులు రాష్ట్రస్థాయి సీనియర్ షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారని చీఫ్ కోచ్ పి.శ్రీరాములు తెలిపారు. పట్టణానికి చెందిన ఆర్.శివకుమార్, కె.గోవిందరావులు ఈ నెల 20 నుంచి 23 వరకు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ షటిల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటారన్నారు. ఈ ఏడాది జులై 6 నుంచి 9 వరకు నిర్వహించిన జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో సీనియర్ విభాగంలో శివకుమార్ సింగిల్స్‌లో ద్వితీయ, కె.గోవిందరావు, ఆర్.శివకుమార్‌ల జంట డబుల్స్ విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని ఫ్రెండ్స్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షులు ఇందుకూరి రఘురాజు, స్నేహ స్వచ్ఛంద సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.ఎస్.వెంకట్రావు, మంథా సుబ్బారావు, ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ అధ్యక్షులు డాక్టరు సత్యశేఖర్, ఎంపీపీ రెడ్డి వెంకన్న, బుగత వెంకటేశ్వర్రావు, ఎ.స్వామినాయుడు అభినందించారు.



అసోసియేషన్ అధ్యక్షుడు రఘురాజు, శిక్షకుడు శ్రీరాములుతో ఎంపికైన క్రీడాకారులు

పాతూరి శతజయంతి ఉత్సవాలు

భవానీనగర్(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని బొడ్డవర పంచాయతీ భవానీనగర్‌లోని గౌరీ విద్యాలయంలో శనివారం గ్రంథాలయాల రూపశిల్పి పాతూరి నాగభూషణం శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జీవిత చరిత్రపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన వై.లహరి, కె.యోగీష్‌లకు గ్రంథాలయాల జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు అబ్దుల్ రవూఫ్ బహుమతులు అందజేశారు. మండల శాఖ కన్వీనరు కాండ్రేగుల వెంకటరాము(శ్రీను) మాట్లాడుతూ పాతూరి సేవలను కొనియాడారు.



విజేతకు బహుమతి అందిస్తున్న రవూఫ్

విద్యుత్తు బిల్లుల వసూలు

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస విద్యుత్తు ఉపకేంద్రంలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు బిల్లులు తీసుకుంటారని ఈపీడీసీఎల్ కొత్తవలస సహాయ ఇంజినీరు బి.రవి చెప్పారు. మండలంలోని రామలింగపురంలో విద్యుత్తు బిల్లులు తీసుకుంటామని జూనియర్ సహాయకులు సతీష్ తెలిపారు.

జడ్.ముకుందపురం(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని జడ్.ముకుందపురం గ్రామంలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు గృహ వినియోగానికి సంబంధించి విద్యుత్తు బిల్లులు తీసుకుంటారు. అనంతరం ఎస్.కోట విద్యుత్తు కార్యాలయం వద్ద మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు వ్యాపార, పరిశ్రమలకు సంబధించి బిల్లులు స్వీకరిస్తామని జూనియర్ సహాయకులు సీహెచ్ రాములునాయుడు తెలిపారు.

శృంగవరపుకోట

ఉపాధి పనుల ప్రగతి పర్యవేక్షణ

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని 29 పంచాయతీలలో ఈ ఏడాది చేపట్టిన పనుల ప్రగతిని డీఆర్పీ షణ్ముఖరావు శనివారం పర్యవేక్షించారు. గ్రామాల వారీగా నిర్వహించాల్సిన ఏడు దస్త్రాలను క్షణ్ణంగా పరిశీలించారు. సాంకేతిక, క్షేత్రసహాయకులకు వివిధ సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడీఓ వి.లక్ష్మి, ఉపాధి ఏపీఓ రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మొక్కలు పెంచి ఫలసాయం పొందండి



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొట్యాడ(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: మొక్కలు పెంచి ఫలసాయాన్ని అందిపుచ్చుకుని ఆర్థికంగా మహిళలు ఎదగాలని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. శనివారం ఆమె వెలుగు ఆధ్వర్యంలో కొట్యాడ-వీరభద్రపేట వెళ్లే మార్గానికి ఇరువైపులా వెయ్యి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పలు రకాల నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తుందన్నారు. రహదరికి ఇరువైపులా నాటిన మొక్కలలో 80 శాతం పండ్ల, 20 శాతం నీడనిచ్చేవి ఉంటాయన్నారు. తొలి ఏడాది నిర్వహణ నిమిత్తం రూ.91,900 ఇస్తారని, రెండో ఏడాది రూ.43,483, మూడో ఏడాది రూ.40,995 ప్రభుత్వం అందజేస్తుందన్నారు. మండలాధ్యక్షుడు కొల్లి వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ సభ్యుడు కరెడ్ల ఈశ్వరరావు, ఎమ్పీడీఓ జి.వి.రమణమ్మ, వెలుగు ఏపీఎం ఆర్.శ్రీనివాసరావు, ఎమ్పీటీసీ సభ్యులు కొట్యాడ రాముడు, తెదేపా మండల అధ్యక్షులు మల్లునాయుడు, తెదేపా నాయకులు మారోతు రామారావు పాల్గొన్నారు.

గిరిజనులకు సాగుభూమి ఇస్తాం: ఎమ్మెల్యే

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గిరిజన విశ్వవిద్యాలయానికి భూములు ఇచ్చిన గిరిజనులకు వేరొకచోట ఇస్తున్న భూములను చక్కగా సాగు చేసుకోవడానికి అనుకూలంగా తయారు చేసి ప్రభుత్వం అందజేస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. శనివారం ఆమె లక్కవరపుకోటలో విలేకరులతో మాట్లాడారు. కొత్తవలస మండలంలో నిర్మిస్తున్న గిరిజన విశ్వవిద్యాలయం కారణంగా గిరిజనులు కొంత భూమిని వదులుకోవాల్సి వచ్చిందన్నారు. ఈ కారణంగా వారికి ఎటువంటి ఇబ్బంది కలుగనీయకుండా ప్రభుత్వం వారికి సరిపడా సుమారు 130 ఎకరాల పంటభూమిని అందజేస్తుందన్నారు. సాగుభూమి మాత్రమే కాకుండా గృహాల మంజూరుకి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఒక్కొక్కరికి రెండున్నర సెంట్ల భూమిని కేటాయించి 178 మందికి గృహాలు మంజూరు చేస్తుందన్నారు. ఇందుకు తగిన చర్యలు ఇప్పటికే ప్రారంభం అయ్యాయని చెప్పారు. జిల్లా మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావుతో మాట్లాడి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో కేంద్రానికి విన్నవించి చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నమూనా జెండాల ప్రదర్శన



నమూనా జెండాలను విద్యార్థులకు చూపిస్తున్న నాగమంజరి

వెంకటరమణపేట(శృంగవరపుకోట గ్రామీణం), న్యూస్‌టుడే: మండలంలోని వెంకటరమణపేట ప్రాథమికోన్నత పాఠశాలలో గత నాలుగు రోజులు ప్రదర్శించిన నమూనా జెండాల ప్రదర్శన శనివారంతో ముగిసింది. ఉపాధ్యాయిని గుమ్మ నాగమంజరి 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దీన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులకు అవగాహన కల్పించి పతాకాల చరిత్ర తెలియజేయాలనే ఉద్దేశంతో వీటిని ప్రదర్శించినట్లు ఆమె తెలిపారు.



మొక్కలు నాటుతున్న విద్యార్థులు, అధ్యాపకులు, దేవాదాయశాఖ సిబ్బంది

ఆలయంలో 'వనం-మనం'

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: దేవాదాయశాఖ ప్రాంతీయ సంయుక్త కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం ఉదయం దారగంగమ్మ, శివాలయం పుణ్యగిరి దేవస్థానం ఆవరణలో వనం-మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టరు టి.ఎస్.రామానుజం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మొత్తం 260 మొక్కలు నాటామని ఈఓ వి.అప్పారావు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్.ఎస్.ఎస్. వలంటీర్లు పాల్గొన్నారు.

దస్త్రాలు సక్రమంగా నిర్వహించాలి

జామి, న్యూస్‌టుడే: క్షేత్రసహాయకులు దస్త్రాలు సక్రమంగా నిర్వహించాలని ఉపాధిహామీ ఏపీడీ శ్రీహరి ఆదేశించారు. జామి ఉపాధి కార్యాలయాన్ని శనివారం ఆయన సందర్శించారు. సామాజిక తనిఖీ బృందం ఏర్పాట్ల పరిశీలించారు. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. ప్రతి పంచాయతీలో 7 దస్త్రాలు అందుబాటులో ఉంచాలన్నారు. జాబ్‌కార్డులు, ఫిర్యాదులు, పనుల కేటాయింపు, ఉపాధిహామీ ఆస్తులు, పనుల కల్పన, సామగ్రి వివరాలు తెలిపే రిజిష్టర్లు తప్పనిసరిగా ఉంచాలన్నారు. సామాజిక తనిఖీ బృందంతో సంబంధం లేకుండా ప్రతి క్షేత్రసహాయకుడు ఈ పనులు నిర్వహించాలని ఆదేశాలు ఉన్నాయన్నారు. ఏపీఓ కామేశ్వరరావు ఆయన వెంట ఉన్నారు.



ఉపాధి కార్యాలయంలో దస్త్రాలు పరిశీలిస్తున్న శ్రీహరి

కల్తీలేని విత్తనం రైతు చేతిలోనే

చినగుడిపాల(వేపాడ), న్యూస్‌టుడే: కల్తీలేని విత్తనం తయారు చేసుకొనే అవకాశం రైతు చేతిలోనే ఉందని గ్రామీణ విత్తనోత్పత్తి కేంద్రం ఏడీఏ ప్రకాశరావు శనివారం పేర్కొన్నారు. మండలంలోని చినగుడిపాల గ్రామంలో విత్తనోత్పత్తిపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి పంటలో నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసుకోవడానికి 25 కిలోల మూల విత్తనాన్ని ఎంపిక చేసుకోవాలన్నారు. ఒక కిలో విత్తనానికి 2 గ్రాముల కార్బండిజమ్ కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. ఇలా చేయడం వల్ల అగ్గితెగులు, పొడతెగులు నివారించడం జరుగుతుందన్నారు. మెత్తగా తయారు చేసిన 5 సెంట్ల నారు మడిలో వీటిని చల్లాలన్నారు. వీటిద్వారా వచ్చే పంట వచ్చే ఏడాదికి విత్తనాలుగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి శిరీష, తిరుపతిరావు, ఎం.పి.ఇ.ఒ., రైతులు పాల్గొన్నారు.



చినగుడిపాలలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీఏ ప్రకాశరావు

డ్రమ్ముసీడర్‌తో విత్తనాలు వేసుకోవాలి

అప్పన్నపాలెం(కొత్తవలస), న్యూస్‌టుడే: వర్షాభావ పరిస్థితులు కారణంగా ఇంతవరకు వరినార్లు వేయనివారు నారు కోసం ఆలోచించకుండా డ్రమ్ముసీడర్, మిషన్ ప్లాంటేషన్‌పై దృష్టి సారించాలని విజయనగరం రైతు శిక్షణ కేంద్రం సహాయ సంచాలకులు కె.ప్రకాష్ సూచించారు. వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక-17లో భాగంగా అప్పన్నపాలెంలో పంటల ఉత్పాదకత పెంపుపై రైతులకు శనివారం శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ డ్రమ్ముసీడర్, మిషన్ ప్లాంటేషన్ వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. గ్రామానికి చెందిన తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు తిక్కాన చినదేముడు అధ్యక్షతన ఈ శిక్షణ నిర్వహించారు. రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయాధికారి తిరుపతిరావు, సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో అధిక దిగుబడులు సాధించాలి

లింగంపేట(లక్కవరపుకోట), న్యూస్‌టుడే: సాగులో మెలకువలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్ర సహాయ సంచాలకులు ప్రకాష్ అన్నారు. మండలంలోని లింగంపేట గ్రామంలో శనివారం గ్రామస్థాయి వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, ప్రకృతి వ్యవసాయంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధ్యమన్నారు. ప్రకృతి వ్యవసాయంతో పర్యావరణానికి మేలు చేకూరుతుందని, మానవాళికి ఆరోగ్యం లభిస్తుందని చెప్పారు. శిక్షణ కేంద్రం ఏఓ తిరుపతిరావు, ఎల్.కోట ఏఓ శ్రీనివాసరావు పలు విషయాలు రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మద్యానికి వ్యతిరేకంగా ర్యాలీ

ముసిరాం(కొత్తవలస), న్యూస్‌టుడే: మద్యానికి వ్యతిరేకంగా ముసిరాంలో శనివారం ఆబ్కారీశాఖ ర్యాలీ నిర్వహించింది. 'మద్యం వద్దు ఆరోగ్యం ముద్దు' నినాదంతో గ్రామంలో ర్యాలీ చేశారు. ఎస్.ఐ. మధుకుమార్, హెడ్‌కానిస్టేబుల్ అప్పలరాజు, సిబ్బంది నిర్వహించిన ఈ ర్యాలీలో సర్పంచి చింతల రామయమ్మ, గ్రామపెద్ద చింతల అప్పారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.



సర్పంచి, గ్రామస్థులతో ర్యాలీ చేస్తున్న ఆబ్కారీ సిబ్బంది

క్రీడా మైదానానికి స్థల సేకరణ

భీమసింగి(జామి), న్యూస్‌టుడే: మండలంలో క్రీడా మైదానం ఏర్పాటుకు స్థల సేకరణకు రెవెన్యూ యంత్రాంగం సిద్ధమైంది. ఈ మేరకు భీమసిగి పంచాయతీ చిల్లపాలెం కొండ పోరంబోకు వద్ద సర్వే నెంబరు 330లో స్థలాన్ని తహసీల్దారు కె.ఆనందరావు సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. క్రీడా మైదానానికి మొత్తం 6 ఎకరాలు అవసరం కాగా ఇక్కడ అంత విస్తీర్ణం ఉండడంతో ఇవ్వడానికి తహసీల్దారు అంగీకరించారు. ఈ మేరకు జిల్లా క్రీడాధికారితో మాట్లాడారు. మరోదఫా జిల్లా క్రీడాధికారితో కలిసి పరిశీలించి అంగీకారం కుదిరితే స్థల సేకరణకు ఏర్పాట్లు పూర్తిచేస్తామని ఆయన తెలిపారు. సర్వేయరు అప్పలనాయుడు, ఆర్.ఐ. జయలక్ష్మి ఉన్నారు.

ఇ-పంట నమోదుపై అవగాహన

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: ఇ-పంట నమోదు ప్రక్రియతో రైతుకి శ్రేయోదాయకంగా ఉంటుందని వ్యవసాయ అధికారి బి.శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన లక్కవరపుకోట వెలుగు కార్యాలయంలో ఇ-పంట నమోదు గురించి అవగాహన కల్పించడానికి గ్రామైక్య సంఘ అధ్యక్షులతో సమావేశమయ్యారు. ఇ-పంట నమోదు ప్రభుత్వం మహిళలకు అప్పగించిందన్నారు. వరిపంట ఊడిచిన రోజుని అందులో నమోదు చేయాలన్నారు. నమోదు ప్రక్రియలో ఎటువంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలన్నారు. ఏఈఓలు, ఎంపీఈఓలు పాల్గొన్నారు.

రెవెన్యూలో వీఆర్వోలే కీలకం

వేపాడ, న్యూస్‌టుడే: రెవెన్యూ వ్యవస్థలో గ్రామ రెవెన్యూ అధికారులే కీలకమని ప్రత్యేక డిప్యూటీ కలెక్టరు సాల్మన్‌రాజ్ శనివారం పేర్కొన్నారు. వేపాడ మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో పిటిషను జమాబందీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సిబ్బందికి పలు సూచనలిచ్చారు. దస్త్రాల నిర్వహణపై ఆరాతీశారు. విశాఖ జిల్లాలో రెవెన్యూ దస్త్రాలు ట్యాంపరింగు జరిగినట్లు వస్తున్న ఆరోపణలను ప్రస్తావించారు. అలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండాలంటే ప్రతి వీఆర్వో వద్ద పూర్తిస్థాయిలో దస్త్రాల నిర్వహణ జరగాలన్నారు. అనంతరం పిటిషన్లు స్వీకరించారు. మండలానికి సంబంధించి వివిధ సమస్యలపై 8 పిటిషన్లు వచ్చాయి. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వి.పద్మావతి, మండల సర్వేయరు ప్రకాశరావు, సీనియర్ సహాయకుడు అప్పారావు, ఆర్.ఐ. ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

నేడు సాక్షరభారత్ పరీక్ష

వేపాడ, న్యూస్‌టుడే: మండలంలోని 150 మంది నూతన అక్షరాస్యులకు ఆదివారం ఎన్.ఐ.ఒ.ఎస్. పరీక్ష నిర్వహిస్తున్నట్లు పంచాయతీ విస్తరణాధికారి ధర్మారావు శనివారం పేర్కొన్నారు. సాక్షరభారత్ మండల సమన్వయకర్త గొర్లె రాంబాబు ఆధ్వర్యంలో ఎమ్పీడీఓ కార్యాలయంలో గ్రామ సమన్వయకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న చిట్టి గురువులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ ఏడాది మార్చిలో ఎన్.ఐ.ఒ.ఎస్. పరీక్షలు రాసి సి-గ్రేడులో ఉండిపోయిన నూతన అక్షరాస్యులకు నిర్వహించే పరీక్షను విజయవంతం చేయాలన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల లోపు పరీక్ష రాసుకొనేందుకు వెసులుబాటు కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలోని పాఠశాలల్లోనే పరీక్షా కేంద్రాలుగా కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సమన్వయకర్తలంతా పాల్గొన్నారు.

EENADU THE WAY CLASSIFIEDS

BUSINESS SERVICES

BUSINESS OFFER

Learn & Earn in Commodity, Stocks, Forx Trading with Low Brokerage Charges with Free online Technical Analysis Training. Ph: 97038 88872, www.mydemat.com

పేపర్ ప్లేట్, పేపర్‌గ్లాస్, మిషన్స్ ద్వారా నెలకు 30,000 సంపాదించే అవకాశం. తయారయిన వస్తువును మేమే కొంటాం. కోర్టుద్వారా ఎగ్రిమెంట్ చేయబడును. ✆ 99511 33331, భీమవరం.

EDUCATION

శ్రీవిజేత రీడింగ్‌రూం. LIC బిల్డింగ్ వెనుక, VZM. Ph.D, CA, Any Competitive Examsకి ప్రశాంతంగా చదువుకొనుటకు రండి. Con: 7075751010, 8520805090.

PERSONAL CLASSIFIEDS



REAL ESTATE

2&3 BHK Flats & Plots for Sale. భోగాపురం ఎయిర్‌పోర్టుకు దగ్గరలోని పెద్దతాడివాడ, చింతలవలస, జమ్మునారాయణపురంలలో సెల్: 9704913367, 8919532521.

FLAT FOR SALE

2 BHK 1100 Sq.Y. 3rd Floor, N/E Corner with Gypsum ceiling, Cupboards, Putty, Individual Block & Car Parking, Lift, Nr. Collector Office, VZM. C: 9959699007.

VZM, బాలాజీనగర్ న్యూసెంట్రల్ స్కూల్ దగ్గర్లో గ్రూప్ హౌస్ నందు (G+2) 2 BHK Flats (825 Sft) అమ్మకమునకు కలవు. Con: 8008899285.

PLOT FOR SALE

VUDA Plots for sale at Vizianagaram Ramanarayana Temple Nearby 200 Feet Bypass Road with Bank Loan facility. ✆ 7386778797, 8328000707.

VZM- VSP మెయిన్‌రోడ్ ఫేసింగ్‌లో MVGR కాలేజి, క్రికెట్ స్టేడియం ప్రక్కన వెంటనే ఇల్లు కట్టుకొనుటకు అన్ని సదుపాయాలతో ఇండ్ల స్థలములు కలవు. Spot Reg. Con: 8978272779, 9441160231.

విజయనగరం–జమ్మునారాయణపురం దగ్గర మెయిన్‌రోడ్ దగ్గరలో సూర్య లే-అవుట్‌లో 223 చ॥గ॥ల ఇండ్ల స్థలాలు అమ్మకంనకు కలవు. Con: 9494011116.

పెదతాడివాడ మెర్సీమిషన్ స్కూల్ నుండి కి॥మీ॥ దూరంలో ఇండ్లస్థలంలు మరియు దుప్పాడ (అష్టలక్ష్మి గుడి దగ్గర) అన్ని సదుపాయాలతో ఇండ్ల స్థలంలు అమ్మకంనకు కలవు. సం॥ 9985376926.

భోగాపురం హైవే ఫేసింగ్ Vuda Approved ప్లాట్స్ సేల్. మీ పిల్లల బంగారు భవిష్యత్తు (చదువు/వివాహం)కై ఇప్పుడే ఇన్వెస్ట్ చేయండి. ✆ 9703174980.

TOLET

3 BHK (గ్రౌండ్ ఫ్లోర్, జమ్మునారాయణపురం, సిరిమువ్వ క్లినిక్ దగ్గరలో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి. సెల్: 9704913367, 8919532521, 9848466771.

COMMERCIAL

VZM కొత్తపేట నీళ్ళ ట్యాంక్ జం॥ వద్ద మెయిన్ రోడ్డు పక్కన 200 చ॥గజాలు. గొడౌన్+ ఆఫీస్ అద్దెకు కలదు. ట్రాన్స్‌పోర్ట్, మెడికల్ ఏజన్సీ, కమర్షియల్‌కు. 7702248696.

SITUATIONS VACANT WANTED

RR టెక్నాలజీస్ VZM నందు పనిచేయుటకు CCTV టెక్నీషియన్స్ -2, ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ -2, కంప్యూటర్ హార్డ్‌వేర్ -2, రిసెప్షనిస్ట్ -2 కావలెను. Con: 8801237829.

బొబ్బిలిలో ప్రముఖ బ్రాండెడ్ రడీమేడ్ షోరూంలో సేల్స్‌మెన్స్‌గా యువతి, యువకులు కావలెను. ✆ 08944-255118.

నర్సస్, A.N.M. మరియు G.N.M. వెంటనే కావలెను. సంప్రదించండి: M.S. హాస్పిటల్, ఆంధ్రా బ్యాంకు ప్రిమిసెస్, అయ్యకోనేరు గట్టు దరి, దాసన్నపేట, మెయిన్‌రోడ్, విజయనగరం. 9440193433, 08922-233300

MBBS డాక్టర్ కావలెను. శ్రీకాకుళం జిల్లాలో మిషనరీ హాస్పిటల్‌లో పని చేయుటకు డాక్టర్ అర్జెంటుగా కావలెను. సం॥ 9440370558.

AGRIBUSINESS

రైతుమిత్రులకు శుభవార్త! రెగ్యులర్ పంటలువేసి చేతులు కాల్చుకునేకంటే అలోవెరా (కలబంద) సాగుతో అధిక లాభాన్ని పొందండి. పంట మేమే కొంటాం. ✆ 9491112639.

స్వచ్ఛమైన తాజాపాలు (గేదె / ఆవు) 600 లీటర్లు కావలెను. డైరీఫారమ్ వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. Cont: రసపూర్ణ ఫుడ్స్ ప్రై॥ లిమిటెడ్. ✆ 9963118899.

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం ఎర్రచందనం మలబారువేప, టేకు లభించును. మా ప్రత్యేకత 2 సం॥ సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 97055 99599, 81850 37777.

స్ట్రాబెర్రి, స్టీలియా, థాయిజామా ప్లాంట్స్ కావలసినవారు కాంట్రాక్ట్ ఫార్మింగ్ చేయగల ఆసక్తిఉన్న రైతులు సంప్రదించండి: 9177769869.

టిష్యూకల్చర్ అరటి G-9 తైవాన్ రెడ్ తైవాన్ వైట్‌జామ 786 బొప్పాయి గిర్, సాహివాల్, ఒంగోలు ఆవులు, ఆర్డరుపై సప్లయ్ చేయబడును. ✆ 94944 62757.

ప్రముఖ కంపెనీకి చెందిన శ్రీగంధం, ఎర్రచందనం, టేకు, మలబారు వేప మరియు పండ్లమొక్కలు లభించును. ప్రత్యేకతలు: 2 సం॥లు సర్వీస్ & రీప్లేస్‌మెంట్. ✆ 80743 23184, 80966 69699.

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

NURSERY

ఇకోఫ్రెండ్స్ నర్సరీ: మలబారువేప, ఆపిల్‌బెర్, డ్రాగన్ ఫ్రూట్స్, మామిడి, కొబ్బరి, అన్ని రకాల ఎవెన్యూ మొక్కలు లభించును. ల్యాండ్ స్కేపింగ్ ✆ 98483 11236, 92466 51236.

AUTOMOTIVE

మీ కారు అమ్మాలనుకుంటున్నారా అయితే దానికి సరైన ధర ఇవ్వగలము మరియు ఎక్స్చేంజ్ కూడా చేస్తాము. మీ కారు అమ్మాలన్నా కొనాలన్నా ✆ 9866319454

VEHICLES FOR SALE

(TATA 2518) 2007, 2008, 2009 మోడల్‌గల 10 టైర్ టిప్పర్స్ అమ్మకానికి కలవు. Contact: 7893209656, 9493435478.

BUSINESS SERVICES

HP గ్యాస్ కనెక్షన్ తక్షణమే ఇవ్వబడును. ఆధార్, రేషన్‌కార్డు మరియు బ్యాంక్‌బుక్ తప్పనిసరి. Con: 08922-226788, 8332029688.

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

అల్కలైన్ వాటర్ ప్యూరిఫైడ్ డిస్ట్రిబ్యూటర్స్ AP లో కావలెను. జిల్లా స్థాయి డిస్ట్రిబ్యూటర్స్ ఎంపిక ఈ నెల 20న విజయవాడలో జరుగును. ఆసక్తి కల్గిన వారు సంప్ర॥ 7331125333

BUSINESS OFFER

Setup your Own Soft Skills Franchise with Min Investment & Earn Regular Income. perfectsoftskills.in ✆ 8639637042/ 9848741400

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

అతితక్కువ పెట్టుబడితో ప్లాస్టిక్ వస్తువులు తయారు చేయు మిషన్‌లు కలవు. ముడిసరుకు మేమే ఇస్తాం. తయారు అయినవి మేమే కొంటాం. వంశీ, Rjy. ✆ 93933 32227. (నో ఛార్జెస్)

శ్రీ గాయిత్రి కుటీర పరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హేండ్‌మేడ్ హైడ్రాలిక్ మెషిన్స్ అగ్రిమెంట్‌పై కలవు. ముడిసరుకు ఇస్తాం, తయారైనవి కొంటాం. సాయికృష్ణా థియేటర్ వద్ద, రాజమండ్రి. 98498 22423. (నో ఛార్జెస్)

నెలకు రూ.20 వేలు పైగా ఆదాయం. ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మెషిన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. రేవతి: ✆ 91339 39826 & 91339 44326.

కంచి, ఆరణి, ఉప్పాడ, ఇక్కత్, గద్వాల్, కలకత్తా వర్క్స్, నైటీస్, పెట్టికోట్స్, లెగ్గిన్స్, చున్నీస్, రేమండ్స్, లెనిన్స్, e.t.c. మ్యాన్‌ఫ్యాక్చరింగ్ కాస్ట్‌కు. మహంకాళి టెంపుల్ Sec-Bad. ✆ 8498900930

శ్రీ బాలాజి టెక్స్‌టైల్ మార్కెట్ కంటోన్మెంట్ నందు వినాయకచవితి ఉత్సవములు జరుపుచున్నందున ఫాస్ట్‌ఫుడ్స్ మరియు ఇతర తిను బండారములు స్టాల్స్ పెట్టుటకు సంప్రదించండి. 9440193331.

ఫోటో ఫ్రేమింగ్ షాపు అమ్మబడును. ఫ్రేము కటింగ్‌మెషిన్, పిన్నింగ్ మెషిన్, ఫ్రేమ్ లెంతులు, రడీమేడ్ ఫ్రేమ్స్ మొత్తం ఫ్రేమింగ్ షాపుకి (గేలరీకి) కావలసిన మెటీరియల్. 9505066774.

మీ ఇంట్లోనే ఉంటూ రో॥ 1000/- to 1500/- సెటప్, ఎల్.ఈ.డి, మొబైల్ బాడి, పేపర్‌ప్లేట్స్, క్యాండిల్, వివరాల కొరకు మీ పేరు, అడ్రస్ SMS చేయండి. కల్పన ఎంటర్ ప్రైజర్స్. 8510998157/ 315

1 Gram Gold Jewellery Wholesale ఫ్యాన్సీ వ్యాపారస్తులకు శుభవార్త గ్యారంటిడ్ CZ(AD) Jewellery with Advanced Micro Gold Plated ఐటమ్స్‌కు ఇండియాలోనే అందరికంటే క్వాలిటితో అతి తక్కువ ధరకు సప్లై చేయబడును. మీకు కావలసిన Designer Itemsను ఆర్డరుపై తయారు చేసి ఇవ్వబడును. Subhadra Designers, MVP Colony, VSKP-17. ✆ 8374541886 / 9177745425.

పుట్టగొడుగులలో గత 9 సం.గా పూర్తి అనుభవం గలవారిచే పెంపకం & శిక్షణ. పెంచిన వాటిని మేమే కొంటాం. తనుశ్రీ మష్రూమ్స్ ✆ 96766 99704. www.thanus-rimushroom9.com

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడిలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908703866

BUILDING & CONSTRUCTION

Construction & Building Estimation, Land scaping, Development, Planning. Engg Consultancy. Cont: 7993520686.

WATER PROOFING

మినరల్ వాటర్ ప్లాంట్స్ & వాటర్ ప్యూరిఫైర్స్, సేల్స్, స్పేర్స్ & సర్వీసింగ్ అతి తక్కువ ధరలో అందించబడును. సం॥ 7799248795.

BOREWELLS

స్వాతి బోర్‌వెల్స్: 4 1/2, 6 1/2 బోర్లు వేయబడును. వివరాలకు సంప్రదించండి. ఎత్తుబ్రిడ్జి డౌన్, ఇందిరనగర్, వైజాగ్ రోడ్, విజయనగరం. సెల్: 9949326510, 7382023617.

EDUCATION

Job Oriented Courses in Fashion Design, Interior Design, Photography, Hair & Beauty. Limited Seats only. ✆ 9533795795 / 9505427061.

Direct One Sitting 10th Class, Inter, B.Ed, MBA (Ent) B.Com, B.Sc, MA, M.Com (Dis), 100% Pass Visakhapatnam. ✆ 70328 36573.

Single Sitting 10th Class, Inter, Diploma B.Ed, MBA (Ent) BA, B.Com, B.Sc, MA, M.Com M.Sc (Dis) 100% Pass, Vizag-16 ✆ 82972 58659.


B.Sc నర్సింగ్/ GNM నర్సింగ్ కోర్సుల అడ్మిషన్ కొరకు సంప్రదించగలరు. Ph: 8464046424/ 8309603562.

HEALTH CARE









RHEUMATALOGY



HOME NEEDS

PEST CONTROL

Raghu Pest Control Works. Pest Solution Company. Con: 9490662209, 8688000888.

PERSONAL CLASSIFIEDS

చందమామ ప్లేహోమ్ - డేకేర్ సెంటర్ గురజాడ అప్పారావురోడ్, విజయనగరం. Con: 7732052311, 7675935768.

PROFESSIONAL SERVICES

ASTROLOGY

ఉచితం లక్కీస్టోన్ - పేరులో స్పెల్లింగ్ కరెక్షన్, సరిచేసిన పేరు DTP ప్రింట్, 19 అదృష్టఅంశాలతో సక్సెస్ సాధించగలరు. ఫీజు: 500. పోస్ట్‌మ్యాన్‌కు చెల్లించి తీసుకోండి. ✆ 9700938014

OLD AGE HOME

శ్రీనివాస ఓల్డేజ్‌హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9603323355/ 9951803355.

రామకృష్ణ ఓల్డేజ్ హోం & హోంకేర్ సర్వీస్ వృద్ధులకు, మంచాన ఉన్నవారికి 24 గం॥ సేవలు చేయుటకు అనుభవంగల ఆయాలు/ అటెండర్లను మీ ఇంటికి పంపగలం. ✆ 9553731122 / 9640751122.

REAL ESTATE

VZM RTC కాంప్లెక్స్‌కి 3KMలో ఇళ్ళ స్థలములు మరియు 2 BHK Flats అమ్మకమునకు కలవు. Cont: 9703859961

FLAT FOR SALE

VZM Luxury 2BHK & Commercial Space for Sale Ready to Occupy. SBH Bank backside, VUDA Colony, VZM. ✆ 9059686336 / 9849460379.

Booking Open 2 B/R Flat Including all 25 Lakhs Loan can be arranged at Dharmapuri Road, Padhmavathinagar, Rd. No.6. 9246624248.

3BHK 2235 Sq.Ft. Flat in 4th Floor Aditya Enclave at First Street Kothagraharam is for Sale - Contact 8019578205.

Vizag P.M.Palem Last Busstop 2 BHK New Flat for Sale with Car parking @ 28 Lakhs Contact: ✆ 83417 75553/ 98488 05320.

Commercial Shops for urgent sale 1st & 2nd Floor each 1600 Sft at PW Market Gantastambam Vizianagaram. ✆ 8341269391.

2 BHK Luxury Apartments ready to occupy, Car Parking, 4 Lifts, 2 Generators, 103 Intercom Phones 34 HD CC TVS at Pradeepnagar, VZM Town. 9493707594.

800, 900 2BHK Flats @ Pradeepnagar, 1500 SFt 3 BHK @ Kammaveedhi Ready to occupay for Sale. ✆ 93485 1177/ 93909 55999.

Ready to Occupy 2 BHK Deluxe Flat for sale, Lift, Car Parking, Generator, CC cam's, Solar, Fire Safety, OHWTC Etc. Adarsh Nagar. Opp S-Convention Beside Royal Enfield Bullet Show Room. Vizianagaram. 9177066989.

2&3 BHK Flats for sale at VUDA Colony, near Bangaramma Temple. Work in progress. 100% Vastu, Loan facilities. Cont: 7386570375, 9959469405.

1075 sq.ft 2 B/R Flat with Car Parking, 1st Floor in S.S. Towers Near 100ft Ring Road, Vuda Colony, Babametta, VZM. C: 9247458388, 8919336738.

రాజధానికి ఏరియాలో N.H.5 ప్రక్కన I.T.HUB, హ్యాయ్‌లాండ్‌కి అతి సమీపంలో 2BHK, 3BHK అన్ని వసతులతో కలిగిన డీలక్స్ ప్లాట్స్ కలవు. ✆ 93930 64363

విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ లేఅవుట్ (R.K. Township)లో 2 BHK 970 Sft, 3 BHK 1230 Sft Flats (Ready to occupy in 3 Months) అమ్మకం. Contact: ✆ 88864 44000.

HOUSE FOR SALE

Sale Vizianagaram Independent two Storeyed House VUDA Colony Phase3, Mig3, 200SqYd South Face. Contact. 9441019003

చీపురుపల్లి 421 గజాలలో 2 అంతస్తుల ఇల్లు అన్ని సదుపాయాలతో అమ్మకంనకు కలదు. Contact: 98858 65234, 95052 40861.

LAND FOR SALE

1 Acre Ag Land Mango Farm 20Ft Rd Face at devupalli Village Nr. Bondapalli, VZM Dist. 22 Lakhs. Clear Title Deed with PB Sai. ✆ 94417 56657.

సాలూరికి 12 కి॥మీ॥లలో 6 ఎకరాల నీలగిరితోట, 2 కి॥మీ॥లలో 6 ఎకరాల టేకుతోట అమ్మంకనకు కలదు. Cont: 7780517443, 7675997817.

గజపతినగరం మండలం మరుపల్లిలో 15 సెంట్లు 8 మామిడి చెట్లుతో 30 అ॥ల రస్తా కలిగిన N/E కార్నర్ వ్యవసాయ మెట్టు భూమి అమ్మకంనకు కలదు. సంప్రదించండి. 9666927007.

శ్రీకాకుళంనకు అతిసమీపంలో శ్రీకూర్మంకు 1 KM దరి తారురోడ్డు దగ్గర 3 1/2 ఎకరాల మామిడి, జీడి మామిడి & రేకు చెట్లు గల కమర్షియల్ మెట్టు భూమి అమ్మకమునకు కలదు. సం॥ సెల్: 9490132341.

PLOT FOR SALE

Vuda Approved Housing Plots 1KM from Vizianagaram @ Sq.yd. 7500/-, 6800/- Tagarapuvalasa-12,500/- ✆ 7842109744, 7793971767.

VUDA Approved LIG, MIG, HIG Plots Sale in Bhogapuram NH-5 Facing. Good Investment Location. ✆ 9160249009, 8897206985.

Bheemili, VUDA Approved 267 Sq.Yds S/F For Sale. Plot Is Just 1KM From NH16. Bank Loan Available. Cont: 9581031316, 9581031319.

New Poorna Theatre, Vizianagaram. 418 Sq.Yds. Backside of Canara Bank, Kantubhukta Street. 9493120151 / 9951972792.

Plot for Sale 202 sq.Yds W/F in RK Vally near AU Opp: JNTU for Details Contact: Ramana Rao. ✆ 95812 12666.

OAKVALLY Villa Plots 120, 200Sq.Yards Available @ Oakridge School Compond, Vizag. Vijay Raju Ph: 9849024444

200Sq.Yds Plot N/F @ Kondakaram Opp: Odissa Dhaba, Vijayanagaram 2Kms from RTC Bus Complex, 100% Vastu. ✆ 7842056999/ 9394796450

VUDA LP No 69/2017 Plots For Sale at Kothavalasa Near Gold Star Junction with all Facilities Located Near by Cell: 8500940613.

విజయనగరంలో స్థలం కొనుక్కోవాలనే కుతూహలంగల కస్టమర్ దేవుళ్లకు & స్థలాలపై పెట్టుబడి పెట్టాలనుకునే పెట్టుబడిదారులకు సువర్ణావకాశం. మా రాబోవు 100ఎ॥ వెంచర్ (ఉడా) డెంకాడ ఊర్లో ప్రారంభిస్తున్నాము. సరసమైన ధరలకు మీకు అందించుటకు సిద్ధం. వెంటనే మీ ప్లాటు బుక్ చేసుకోండి. బుకింగ్‌పై ఏమీ కట్టక్కర్లేదు, ఫోన్‌లో కన్‌ఫర్మ్ చేసి Open అయిన తరువాత రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. సంప్ర॥ 9346055524.

విజయనగరం, కలెక్టర్ ఆఫీసుకు అతి దగ్గరలో JNTU వద్ద LP నెం. కలిగిన సప్తగిరి DTCP లేఅవుట్ నందు Plot నెం. 251 & 255 S/F సైట్స్ అమ్మకం. 8897897477, 8790142450.

దసరా బంపర్ ఆఫర్: రాయల్ ఎన్‌ఫీల్డ్ విశాఖలో 6 లైన్స్ ఎక్స్‌ప్రెస్‌రోడ్డుకి అతి దగ్గరలో 167 చ॥గ॥ ఉడా ప్లాట్ కొనండి బహుమతి పొందండి. ✆ 9966172982.

స్థిరాస్తి సిద్ధిరస్తు... వైజాగ్ to విజయనగరం గేటెడ్ కమ్యూనిటీ with L.P. నెం./ బ్యాంక్ లోన్ ఇండ్ల స్థలములు LIG, MIG, HIG & విల్లాస్. ఫ్రీ రిజిస్ట్రేషన్. ఈ వారం మాత్రమే. ✆ 8978445498.

VZM టౌన్ బాబామెట్ట విజ్జి స్టేడియం రోడ్డు ఆనుకొని రాజానగర్ నార్త్ ఫేసింగ్ 35x40 (155 చ॥గ॥) స్థలము అమ్మకానికి కలవు. Cont: 9182555474, 9440365770.

VZMకి 10 ని॥ ప్రయాణంలో నెల్లిమర్ల దగ్గర శ్రీలక్ష్మీనగర్ లేఅవుట్‌లో ప్లాట్లు అమ్మకం. గజం 1200/- (శ్రావణ మాసం ఆఫర్) Ct: 9490623472.

హైద్రాబాద్ హయత్‌నగర్ (మం॥)లో జనచైతన్య, శ్రీమిత్ర, మైత్రివనం, సైబర్‌సిటి, స్టార్‌సిటి, తొర్రూర్, కొహెడ, రామదాస్‌పల్లిలో ప్లాట్లు కొనబడును. ✆ 9951021049/ 9394897637.

వసుంధర ఎస్టేట్ VZM గొట్లాంలో ప్రపోజ్డ్ సెంచూరియన్ యూనివర్శిటీకి ఆనుకొని ఉన్న లేఅవుట్‌లో 100 గజాలు ఇంటిస్థలం 2.5Lకే EMI సదు॥ ✆ 9494518797.

VZM పెద్దతాటివాడ గవర్నమెంట్ హైస్కూలు దగ్గర 444 గజాలు S/F, N/F. పైడి భీమవరం క్రిష్ణానగర్ లేఅవుట్‌లో 400 గజాలు అమ్మకం. Ph: 7702319585.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(మిగతా 13వ పేజీలో)

గురజాడ బాటలో నడవాలి

ప్రముఖ రచయిత్రి తులసి



గురజాడ నాటక ప్రదర్శనలో విద్యార్థులు



మాట్లాడుతున్న రచయిత్రి తులసి

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: కన్యాశుల్కం నాటకాన్ని ముందుచూపుతో గురజాడ అప్పారావు రచించారని ప్రముఖ రచయిత చాగంటి తులసి అన్నారు. శనివారం రాత్రి గురజాడ పబ్లిక్ పాఠశాలలో మొజాయిక్ సాహిత్య సంస్థ నిర్వహణలో 125ఏళ్ల జాతీయ ఉత్సవాల కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రామతీర్థ(రచయిత) రచించిన జెండాపై గురజాడ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి రావడం ఆనందంగా ఉందన్నారు. గురజాడతో తన అనుబంధాన్ని, జ్ఞాపకాలను ఈ సందర్భంగా వివరించారు. రచయితలకు వృద్ధాప్యం ఉండదని, కన్యాశుల్కంలో గురజాడ ఆశించిన మార్పులు ఇంకో 30ఏళ్లలో వస్తాయంటే అప్పటివరకు బతికే ఉంటామన్నారు. విద్యార్థులు గురజాడలో ఎదగాలని ఆమె ఆకాంక్షించారు. రచనల్లో మార్పుతో పాటు సమాజంలో చైతన్యం తీసుకొచ్చేలా ఉండాలన్నారు. భవిష్యత్తు తరానికి అభివృద్ధి ప్రణాళిక కన్యాశుల్కంలో ఉందన్నారు. ఈ నెల 26, 27 తేదీల్లో కన్యాశుల్కం 125 ఏళ్ల జాతీయోత్సవాలను ప్రభుత్వం నిర్వహించడాన్ని అభినందించారు. జిల్లా పౌరసంబంధాల అధికారి రమేష్ ప్రారంభించిన సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం.స్వరూప, జేవీవీ నాయకులు ఎం.వి.ఆర్. కృష్ణాజీ, పింఛనుదార్ల సంక్షేమం సంఘం నాయకులు పెద్దింటి అప్పారావు, పి. వెంకటపతిరాజు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లపై నివేదిక ఇవ్వాలి



సమీక్షలో పాల్గొన్న అదనపు సంయుక్త కలెక్టర్, ఆర్డీవో

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ డివిజినల్ అధికారి శ్రీనివాస మూర్తి ఆదేశించారు. శనివారం సాయంత్రం తన కార్యాలయంలో డివిజను పరిధిలోగల తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, రెవెన్యూ పరిశీలకులు, సర్వేయర్లు, గృహనిర్మాణశాఖ సహాయక ఇంజినీర్లతో రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. వివిధ పథకాల కింద మంజూరైన ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు జారీచేయాలన్నారు. పౌరసరఫరాల శాఖలో బయోమెట్రిక్ అమలుకాని కేసులకు వీఆర్వో, వీఆర్యే ధ్రువీకరణ ద్వారా లబ్ధిదారులకు సరకులు సరఫరా అయ్యేలా చూడాలన్నారు. అనధికార లేఅవుట్లను తనిఖీ చేసి నివేదిక ఇప్పించాలన్నారు. ఇసుక రేవులను పర్యవేక్షించాలన్నారు. ప్రతీ సోమవారం అన్ని శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహించాలన్నారు. అదనపు సంయుక్త కలెక్టర్ నాగేశ్వరరావు, ఐసీడీఎస్ పీడీ రాబర్ట్స్ పాల్గొన్నారు.

యువత సేవాభావం కలిగి ఉండాలి



విద్యార్థినికి ధ్రువపత్రం అందజేస్తున్న సత్యనారాయణ

చీపురుపల్లి, న్యూస్‌టుడే: యువత సేవాభావం కలిగి ఉండాలని యువజన సేవల శాఖ సీఈఓ ఎం.సత్యనారాయణ అన్నారు. చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజన సేవల శాఖ, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో విపత్తులను ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై మూడు రోజుల నుంచి జరుగుతున్న శిక్షణ కార్యక్రమం శనివారంతో ముగిసింది. దీంట్లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు, వరదలు, విపత్తులు సంభవించే సమయాల్లో యువత కీలకంగా వ్యవహరించి సహాయక కార్యక్రమాలను చేపట్టాలన్నారు. బాధితులను ఆదుకోవడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మూడు రోజులపాటు అన్నింటిపైన శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న దాన్ని అవసరమైన చోట వినియోగించాలని సూచించారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు ధృవపత్రాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కార్యదర్శి ఎం.త్రినాథ, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ డి.తాతారావు, సెట్విజ్ సహాయ ప్రబంధకుడు వీవీ అప్పలనాయుడు, చీపురుపల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి ఎ.వెంకటరావు, మానవీయత సంస్థ వ్యవస్థాపకుడు బీవీ గోవిందరాజులు, ఆశయ సంస్థ అధ్యక్షుడు ఆర్.రమణ, రెడ్‌క్రాస్ క్షేత్ర అధికారి డి.గౌరీశంకర్, శిక్షకుడు బి.సతీష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

రైల్వేవంతెన నిర్మాణం పూర్తి



గుర్ల, న్యూస్‌టుడే: గుర్ల మండలంలోని కెల్ల గ్రామం వద్ద రైల్వేక్రాసింగ్ వంతెన నిర్మాణం ఎట్టకేలకు పూర్తయింది. దీంతో తారకరామ ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఒక అడుగు ముందుకు పడిందని చెప్పవచ్చు. పూసపాటిరేగ, డెంకాడ, భోగాపురం మండలాలకు చెందిన 24 వేల ఎకరాలకు సాగునీరు, విజయనగరానికి ఒక టీఎంసీ తాగునీరు అందించాలన్న ఉద్దేశంతో తారకరామ ప్రాజెక్టు నిర్మిస్తున్నారు. ఇందుకు సంబంధించిన ఆనందపురం వద్ద బ్యారేజీ నిర్మాణం పనులు చేపట్టారు. ఇక్కడినుంచి కాలువ ద్వారా పై మండలాలకు సాగునీరు అందించాలన్నది ఉద్దేశం. ఇప్పటికి దశాబ్దం దాటినా దీనికి సంబంధించిన పనులు నెమ్మదిగానే సాగుతున్నాయి. కాలువల తవ్వకాలు జరిగిన కెల్ల రైల్వేక్రాసింగ్ వద్ద రైల్వేశాఖ నుంచి గతంలో అనుమతులకు సంవత్సరాలు పట్టింది. ఎట్టకేలకు అనుమతులు రావడంతో రైలు వంతెన నిర్మాణం పనులు పూర్తయ్యాయి.

గి.వి. ఏర్పాటుపై కేంద్రమంత్రికి వినతి



సుజనా చౌదరికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస, న్యూస్‌టుడే: కొత్తవలస మండలానికి మంజూరు చేసిన గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుకి కేంద్ర కేబినెట్ ఆమోదం, పార్లమెంట్‌లో బిల్లుకి సహకారం అందించాలని కేంద్ర మంత్రి సుజనాచౌదరికి శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి విజ్ఞప్తి చేశారు. విశాఖపట్నం విమానాశ్రయంలో శనివారం కేంద్ర మంత్రిని కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. శీతాకాల సమావేశాల్లోనే కేంద్ర మంత్రివర్గంలో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటుపై నిర్ణయం తీసుకుని పార్లమెంట్‌లో బిల్లును ఆమోదించడంలో రాష్ట్రం తరఫున బాధ్యత తీసుకోవాలని విన్నవించినట్లు చెప్పారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. కేంద్ర, గిరిజన వర్సిటీలపై కేబినెట్ నోట్ సిద్ధమవుతున్నట్లు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాష్‌జావేడేకర్ ప్రకటించడంపై ఎమ్మెల్యే ఆనందం వ్యక్తం చేశారు.

జ్ఞాన సంపదను పరిరక్షించుకోవాలి

ఉత్తరాంధ్ర సాధు పరిషత్ అధ్యక్షులు శ్రీనివాసనంద సరస్వతి

బెలగాం, న్యూస్‌టుడే: ప్రపంచ దేశాల్లో భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రత్యేకమైన స్థానం ఉందని ఉత్తరాంధ్ర సాధుపరిషత్ అధ్యక్షులు, శ్రీ ఆనంద ఆశ్రమ పీఠాధిపతులు శ్రీనివాసనంద సరస్వతి అన్నారు. శనివారం పార్వతీపురంలోని దుర్గచెట్టు ప్రాంగణంలో శ్రీవిద్య సర్వమంగళ పీఠం వ్యవస్థాపకులు మురపాక కాళిదాసు శర్మ అధ్వర్యంలో నిర్వహిస్తున్న సహస్ర చండీయాగంలో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా సహస్ర చండీయాగ విశిష్టతను భక్తులకు వివరించారు. యజ్ఞ, యాగాలు సమాజానికి మంచి చేస్తాయన్నారు. ఇప్పుడు మనం ఆచరిస్తున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం మన రుషులు వేదాల్లో ఎప్పుడో పేర్కొన్నారన్నారు. ఈ విషయాలను మనం గురించలేకపోయినప్పటికీ విదేశాల్లో వాటి శాస్త్ర, సాంకేతికత విశేషాలను గురించి మార్పులతో తిరిగి మనముందుకు తెలుస్తున్నారన్నారు. ప్రపంచమంతా మన సంస్కృతి, సంప్రదాయాల పట్ల మక్కువ చూపుతుంటే మనం మాత్రం విదేశీ పోకడలకు పోతున్నామన్నారు. ఎందరో సత్పురుషులు జ్ఞాన సంపదను అందించారని, దాన్ని కాపాడుకోవల్సిన బాధ్యత ప్రతి భారతీయునిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాధుపరిషత్ సభ్యులు, రుత్వికులు పాల్గొన్నారు.



యాగశాలలో అమ్మవారిని పూజిస్తున్న శ్రీనివాసనంద సరస్వతి, కాళిదాసుశర్మ, సాధు పరిషత్ సభ్యులు


కరాటేలో శిక్షణ ఇస్తున్న రమేష్

కావాలి మెరికలు

పాఠాలే కాదు... కరాటే కూడా నేర్పుతారు...

● విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు

ఆయనో సామాజిక బాధ్యత కలిగిన ఉపాధ్యాయుడు. తన వద్ద ఉన్న నైపుణ్యాన్ని పది మందికి పంచాలన్న తపన ఆయనది. ఓ వైపు ఉద్యోగ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తూ మరో వైపు ఆత్మ రక్షణకు సంబంధించి కరాటేలో విద్యార్థులకు శిక్షణ ఇస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. శిక్షణపై ఉన్న ఆసక్తిని అలవాటుగా చేసుకుని అధిక సంఖ్యలో క్రీడాకారులను తయారు చేసి పతకాలు సాధించేలా చేస్తున్నారు చీపురుపల్లి పట్టణానికి చెందిన రమేష్. ఆయన చొరవతో చీపురుపల్లి పరిసర ప్రాంతాల్లో ఏమాత్రం ప్రవేశం లేని కరాటే జీవం పోసుకొంటుండటం గమనార్హం. – చీపురుపల్లి, న్యూస్‌టుడే

చీపురుపల్లి పట్టణంలోని కొత్త గవిడివీధిలో నివాసం ఉంటున్న దారపురెడ్డి రమేష్ స్వస్థలం జియ్యమ్మవలస మండలం. ఆయన 2009లో గరివిడి మండలం కోనూరు ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా మొదటి సారిగా విధుల్లో చేరారు. అప్పటి నుంచి అక్కడే విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ ఏడాది ఆగస్టు 1న పెదనడిపల్లి ఉన్నత పాఠశాలకు బదిలీపై వచ్చారు. చిన్నతనం నుంచి రమేష్‌కు కరాటే అంటే ఎనలేని ఆసక్తి. 1996 నుంచి కరాటేలో శిక్షణ పొంది రాటుదేరాడు. మరింత నైపుణ్యాలను సాధించడానికి సెలవుల్లో హైదరాబాద్, ముంబయి వంటి ప్రాంతాలకు వెళ్తుంటారు. 2009లో ఉపాధ్యాయ వృత్తిని చేపట్టాక కూడా తన ఆసక్తిని విడిచిపెట్టలేదు. తనకున్న విద్యను మరి కొంత మందికి పంచాలని సంకల్పించారు. ఆదిశగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగం ఉన్నందున ఉచితంగా శిక్షణ ఇవ్వాలని ఆలోచన చేసి అమలు చేస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ప్రధానంగా బాలికలకు ఏదైనా ఆపద వచ్చేటప్పుడు వారిని వారు రక్షించడానికి కరాటేపై శిక్షణ ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ప్రతి ఉదయం 6 గంటల నుంచి 7.30 గంటల వరకు చిన్నారులకు తర్ఫీదు ఇస్తున్నారు. వారిని మెరికల్లా తయారు చేస్తున్నారు. గతంలో చీపురుపల్లి పరిసర ప్రాంతాల్లో కరాటేలో శిక్షణ ఇచ్చే వారు ఎవరూ లేరు. దీనిపై ఆసక్తి చూపిన వారు లేరు. రమేష్ శిక్షణ ప్రారంభించాక స్థానిక విద్యార్థులకు దీనిపై మొగ్గు చూపుతున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. దీంతో చీపురుపల్లికి మరో క్రీడ నైపుణ్యం వచ్చినట్లు అయ్యింది.

పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులు

మూడేళ్లగా రమేష్ శిక్షణలను మరింతగా పెంచాడు. ప్రస్తుతం అధిక సంఖ్యలో విద్యార్థులు రోజూ ఉచితంగా శిక్షణలు పొందుతున్నారు. శిక్షణ పొందిన పలువురు విద్యార్థులు పలుసార్లు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించారు. కొన్ని రోజుల కిందట శ్రీకాకుళం జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో నలుగురు పతకాలు సాధించారు. గత ఏడాది ఏలూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఇద్దరు విద్యార్థులు పతకాలు సాధించారు. ప్రతి రోజూ ఉచితంగా శిక్షణ ఇవ్వడమే కాకుండా గత ఏడాది దసరా సెలవుల్లో స్థానిక ఆర్య సమాజంలో పిల్లలకు తర్ఫీదు ఇచ్చారు. రానున్న రోజుల్లో మరింత మంది క్రీడాకారులను తయారు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

బాలికలు ముందుకు రావాలి

కరాటే అనేది ప్రధానంగా ఆత్మస్థైర్యం కోసం. ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మాయిలకు ఇది చాలా అవసరం. కరాటే నేర్చుకోవడానికి బాలికలు ముందుకు రావాలి. ఉచితంగా శిక్షణ ఇస్తున్నారు. ప్రతి రోజూ శిక్షణ ఇస్తున్నాం. బాలికలతో పాటు, బాలురు కూడా వినియోగించుకోవాలి. నైపుణ్యాన్ని పది మందికి పంచాలన్నదే నా తపన. ఆ దిశగా ముందుకు సాగుతున్నాం.

–దారపురెడ్డి రమేష్, ఉపాధ్యాయుడు, కరాటే శిక్షకుడు, చీపురుపల్లి


కరాటే పోటీల్లో పతకాలు సాధించిన విద్యార్థులతో శిక్షకుడు

అంతా స్వచ్ఛంగా.. అందరూ మెచ్చగా..


పురస్కారాల స్వచ్ఛబడులు

స్వచ్ఛ స్ఫూర్తి... చైతన్య దీప్తి..

జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైన కొత్తవలస మండలంలోని ముసిరాం ప్రాథమికోన్నత పాఠశాల, డెంకాడలోని అక్కివరం ఆదర్శ పాఠశాల

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి సరైన విద్యతోపాటు ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించడం ద్వారా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడాలన్నది 'యునిసెఫ్' ఉద్దేశం. ఇందుకోసం నిధులు కేటాయిస్తోంది. కేంద్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసి స్వచ్ఛ విద్యాలయాలకు పురస్కారాలను 2016లో ప్రవేశపెట్టింది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారం 2016-17కి రాష్ట్రం ఎంపికైంది. ప్రభుత్వ పాఠశాలల్లో పరిశుభ్రత-ఆరోగ్య ప్రమాణాలను మెరుగ్గా పాటిస్తున్న రాష్ట్రాలకు ఈ పురస్కారం అందజేస్తున్నారు. మన రాష్ట్రం నుంచి 21 పాఠశాలలు ఈ పురస్కారాలకు ఎంపిక కాగా జిల్లాలో రెండు పాఠశాలలు ఎంపిక అవడం విశేషం. ఇందులో కొత్తవలస మండలంలోని ముసిరాం ప్రాథమికోన్నత పాఠశాల, డెంకాడ మండలం అక్కివరం ఏపీ ఆదర్శ పాఠశాల ఎంపిక అయ్యాయి. సెప్టెంబరు 1న దిల్లీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఈ పాఠశాలలకు రూ.50వేలు చొప్పున కేంద్ర ప్రభుత్వం నగదు నజరానా అందించనుంది.

–ముసిరాం(కొత్తవలస), డెంకాడ, న్యూస్‌టుడే


దాత సహకారంతో పాఠశాలలో శుద్ధ జల యంత్రం

జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి 2016 ఆగస్టులో అంతర్జాలంద్వారా ఎంహెచ్ఆర్‌డీ దరఖాస్తులు ఆహ్వానించింది. ఇందులో ప్రధానంగా అయిదు అంశాలు తాగునీరు, మరుగుదొడ్లు, హేండ్‌వాష్ విత్ సోప్, ఆపరేషన్ అండ్ మెంటెనెన్స్, బిహేవియర్‌ఛేంజ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ అంశాలపై పాఠశాలల్లో అప్పటకీ ఉన్న పరిస్థితులపై వివరాలు సంబంధిత ఫొటోలను నమోదు చేశారు. వీటిని పరిశీలించిన మీదట పాఠశాలల వారీగా అంతర్జాలంలోనే మార్కులు వేసి రేటింగ్ ఇచ్చారు. అత్యధిక మార్కులు, రేటింగ్ సాధించిన పాఠశాలలను రాష్ట్రస్థాయి స్వచ్ఛ భారత్ బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ నివేదికను కేంద్రానికి పంపింది. జాతీయ స్థాయిలో మంచి మార్కులు సాధించిన పాఠశాలలను థర్డ్‌పార్టీ బృందం పరిశీలించి వీడియో తీసి కేంద్రానికి పంపింది. దీని ఆధారంగా కేంద్రం పురస్కారాలకు పాఠశాలలను ఎంపిక చేసింది.

ముసిరాం యూపీకి ఎలా వచ్చిందంటే: కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయి స్వచ్ఛ విద్యాలయ పురస్కారాలు ఇచ్చే ఆలోచనకు ముందే ముసిరాం పాఠశాలలో 2014 అక్టోబరు 22న 'ఈనాడు-మీతోడు' ఆధ్వర్యంలో మొక్కలు నాటి స్వచ్ఛ విద్యాలయ సాధనకు ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీకారం చుట్టారు. పాఠశాలలో స్కూలు నర్సరీ పెంపకానికి చేతి పంపు, విద్యుత్తు మోటారు ఏర్పాటుకు కలెక్టరు ఈ పాఠశాలకు రూ.50వేలు మంజూరు చేశారు. 2015 ఏప్రిల్ 22న చేతిపంపు వేసి విద్యుత్తు మోటారు బిగించారు. చేతి పంపు వేసి మోటారు బిగించాక పాఠశాలలో మరుగుదొడ్లకు, విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకోవడానికి, మధ్యాహ్న భోజనానికి ముందు, తర్వాత చేతులు, కంచాలు శుభ్రం చేసుకోవడానికి రన్నింగ్ వాటర్ సదుపాయం ఏర్పాటు చేసుకున్నారు. నిర్దేశించిన అయిదు అంశాల్లో ఈ పాఠశాలకు రాష్ట్రస్థాయిలో 94 మార్కులు లభించి ఫైవ్‌స్టార్ రేటింగ్ వచ్చింది. జాతీయ స్థాయిలో 84.2 శాతం మార్కులతో పురస్కారానికి ఎంపిక అయింది. పాఠశాల ప్రాంగణం అంతా నిత్యం పరిశుభ్రంగా ఉంటుంది. బాలల కమిటీలు వేసి విద్యార్థులకు బాధ్యతలు అప్పగించారు. ప్రాంగణంలో 200 వరకు మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత విద్యార్థులకు అప్పగించారు.

సమష్టి కృషే: అందరి కృషి ఫలితమే జాతీయ పురస్కారం లభించడానికి కారణమని పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి ఇటీవల ఇదే మండలం కంటకాపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలకు బదిలీ అయిన వెంకటనాయుడు చెప్పారు. పాఠశాలను మరింత ఆదర్శవంతంగా ముందుకు తీసుకువెళ్లడానికి తమ వంతు కృషిని కొనసాగిస్తామని కొత్తగా విధుల్లో చేరిన ప్రధానోపాధ్యాయులు జె.శివాజీ ప్రకటించారు.




అక్కివరం పాఠశాలలో పచ్చదనం

డెంకాడ మండలం అక్కివరం వద్ద ఉన్న ప్రభుత్వ ఆదర్శ పాఠశాల జాతీయ స్వచ్ఛ విద్యాలయ పురస్కారానికి ఎంపికైంది. ప్రధాని నరేంద్రమోదీ రూపొందించిన 'స్వచ్ఛభారత్' కార్యక్రమం స్ఫూర్తితో ప్రిన్సిపల్ ఎన్.స్వర్ణలత, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను చైతన్యవంతుల్ని చేస్తూ ఎప్పటికప్పుడు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచుతున్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించడంతో పచ్చదనంతో ఎంతో ఆహ్లాదకరంగా కనువిందు చేస్తోంది.

పాఠశాలలో చేపడుతున్న కార్యక్రమాలు...

● స్వచ్ఛభారత్ స్ఫూర్తితో పాఠశాలలో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. ● ప్రతిరోజూ పాఠశాల ఆవరణను శుభ్రం చేసి సేకరించిన చెత్తను బహిరంగ ప్రదేశంలో కాల్చుతున్నారు. ● భోజనానికి ముందు విద్యార్థులు లిక్విడ్, సబ్బుతో చేతులు శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ● మరుగుదొడ్లు, మూత్రశాలలు ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నారు. ● పిల్లలు తాగేందుకు శుద్ధజల ప్లాంటు ఏర్పాటు చేసి సురక్షితమైన తాగునీటిని అందిస్తున్నారు. ● విద్యార్థులతో ప్రత్యేకంగా కమిటీలు ఏర్పాటు చేసి ఆరోగ్యం, మధ్యాహ్న భోజనం, ప్రతిజ్ఞ, పరిసరాల పరిశుభ్రత సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకుంటున్నారు. ● ప్రతి శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల తరగతి గదులు శుభ్రం చేస్తున్నారు.

● ముఖ్యంగా పిల్లల పుట్టినరోజు కానుకగా ప్రతి ఒక్కరూ ఒక్కో మొక్క నాటాలని నిర్ణయించి అమలు చేస్తున్నారు. ● పాఠశాల ఆవరణలో దాతలు, ఉపాధ్యాయుల సహకారంతో వందల సంఖ్యలో మొక్కలు నాటి సంరక్షిస్తున్నారు. ● స్వచ్ఛభారత్‌పై పిల్లలకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి చైతన్యవంతుల్ని చేస్తున్నారు.


పరిశుభ్రంగా ఉన్న విద్యార్థుల మూత్రశాల


భోజనానికి ముందు చేతులు శుభ్రం చేస్తున్న విద్యార్థులు


చాపరాయిబిన్నిడి ప్రాంతంలో చిన్నచిన్న కమతాల్లో పచ్చదనంతో ఆకట్టుకుంటున్న వరి పైరు


ఎగువతాడికొండ ప్రాంతంలో చిన్న చిన్న కమతాలు ఇలా...

ఆహ్లాదం...!

అరకు ప్రాంతాన్ని తలపిస్తున్న ఆకట్టుకునే ఈ చిత్రాలు చూశారా.. అరకు కాదండోయ్..జిల్లాలోని చిట్టచివరన ఉన్న గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలోని అందాలివి. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు అటవీ ప్రాంతమంతా పచ్చదనంతో కళకళలాడుతోంది. ఎత్తైన కొండలపైనున్న గ్రామాల నుంచి కిందకు చూస్తుంటే పచ్చదనం కనువిందు చేస్తోంది.. చిన్న చిన్న కమతాల్లో వేసిన వరినాట్లు, వర్షాలు కురిసే సమయంలో కొండలను కమ్మేస్తున్న కారుమబ్బులు సైతం చూపరులను ఆకట్టుకుంటున్నాయి.


– న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం


మొరమ ప్రాంతంలో పచ్చదనం

మాదీ శకం... అంటున్న మశకం..

దోమ...అతి చిన్నగా ఉండే ఈ జీవి ప్రజల జీవనాన్ని అల్లకల్లోలం చేసేస్తోంది. అపరిశుభ్ర వాతావరణాన్ని ఆవాస ప్రాంతాలుగా ఎంచుకొని ప్రజల రక్తాన్ని ఇవి పీల్చుకుతింటున్నాయి. వ్యాధుల బారిన పడేసి ఒక్కోసారి మనిషి ప్రాణాలనే హరించేస్తోంది. వీటిని నివారించడానికి ప్రభుత్వం ఏటా రూ. కోట్లాది సొమ్మును ఖర్చు చేస్తోంది. ఒక ఏడాదిలో మన జిల్లాలోని దోమలను చంపడానికి ప్రభుత్వం ప్రకటించిన రివార్డు ఎంతో తెలుసా....? అక్షరాల రూ. 20 కోట్లు. ఒక చిన్న దోమ కోసం ఇంత ఖర్చు ఏమిటా ..? అని అనుకుంటున్నారా....? ఇది నిజం. కావాలంటే మీరే చదవండి..... – వేపాడ, న్యూస్‌టుడే





● జిల్లాలో దోమల నివారణకు పెంచుతున్న నిధులు

● దాదాపు రూ.20 కోట్లకు పైగానే ఏడాదికి ఖర్చు

● నేడు దోమల నివారణ దినోత్సవం

గత ఐదేళ్లలో జిల్లాలో నమోదైన మలేరియా కేసుల వివరాలు ఇలా ఉన్నాయి

సంవత్సరం	సేకరించిన రక్తపూతలు	మలేరియా పోజిటివ్ కేసులు
2013	2,98,726	2808
2014	3,84,679	2778
2015	3,80,566	3241
2016	3,84,002	2939
2017(జులై వరకు)	2,08,691	1585

ప్రతి పంచాయతీకి సాధారణ నిధుల నుంచి 15 శాతం పారిశుద్ధ్యం మెరుగుపరిచేందుకు వినియోగించాలని ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయి. ఆ లెక్కన ఒక పంచాయతీకి ఏడాదిలో సాధారణ నిధులు సుమారుగా రూ. 1,70,000 వచ్చిందనుకుందాం. అందులో నుంచి 15 శాతం అంటే రూ. 25,500 పారిశుద్ధ్యం మెరుగుకు ఖర్చు అవుతుంది. 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి 20 శాతం ఖర్చు చేసుకొనేందుకు వెసులుబాటు ఉంది. ఈ లెక్కన జనాభా అధికంగా కలిగిన ఒక పంచాయతీకి సరాసరిగా రూ. 1,65,000 వరకు పూడిక తీతలు, బ్లీచింగు, ఫినాయిలు కొనుగోలు వంటి పనుల కోసం వెచ్చించుకోవచ్చు. వీటికి తోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి ఎన్.హెచ్.ఆర్.ఎం నిధులు రూ. 10,000 చొప్పున మంజూరవుతున్నాయి. వెరసి ఒక్కో పంచాయతీ రూ. 2 లక్షల మేర ఖచ్చితంగా దోమలను చంపడానికే ఖర్చుచేస్తోంది. అలాంటిది జిల్లాలో 921 పంచాయతీలున్నాయి. వీటన్నిటి నుంచి దోమను చంపడానికి కేవలం ప్రభుత్వం ప్రకటించిన రివార్డు రూ. 18.42 కోట్లు.

మలేరియా నివారణ కేంద్రాలు: జిల్లాలో 8 మలేరియా ఉప కేంద్రాలు పని చేస్తున్నాయి. వీటిలో ఒక్కో ప్రాంతీయ మలేరియా అధికారి విధులు నిర్వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలో ఒక ప్రధాన కార్యాలయం ద్వారా సుమారు అయిదుగురు అధికార సిబ్బంది బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రతి ఏటా మలేరియా ప్రభావిత ప్రాంతాలలో రూ. లక్షలాది రూపాయల్ని విలువ చేసే మలాథియన్ వంటి మందులను పిచికారీ చేస్తుంటారు. ఈ ఏడాది కూడా సుమారు 2000 గ్రామాలను గుర్తించి దోమల నివారణకు చర్యలు తీసుకున్నారు. ఇదంతా సరాసరిన ఏడాదికి ఎలా చూద్దామన్నా రూ. 2 కోట్లకు మించిపోతుంది.



ప్రజల ఖర్చు అదనం: సాధారణంగా ఇళ్లల్లో దోమలను తరిమేయడానికి కాయిల్స్, రీఫిల్స్ వినియోగిస్తుంటారు. ఇవి రసాయనాలతో కూడినవి కావడంతో కొన్ని రకాల సమస్యలు వస్తుంటాయి. కొందరికి వీటి వాసన పడదు. అయినప్పటికీ దోమల నివారణకు నెలకు రూ. 200 నుంచి రూ. 500 వరకు ఖర్చు పెడుతున్నారు. ఎలక్ట్రికల్ బ్యాటులను వినియోగిస్తున్నారు. తలుపులు, కిటికీలకు దోమల మెస్‌లతో కూడిన రెక్కలను అమర్చుకుంటున్నారు. జిల్లాలో సుమారు 5.86 లక్షల కుటుంబాలు ఉన్నాయి. వీరిలో సగం మంది వరకు పేదరికం కారణంగా దోమల నివారణకు ఖర్చు చేయలేకపోవచ్చు. మిగిలిన సగం మంది చేస్తున్న ఖర్చు చూసినా సుమారు రూ. 9 కోట్లు ఖర్చవుతుంది. ఏడాది పొడవునా లెక్కేస్తే చాంతాడంత ఉంటుంది.

అయినా దోమ చావదే......: ఇంత ఖర్చు అవుతున్నప్పటికీ దోమను చంపిన ఘనత జిల్లాకు దక్కకుండా పోతుంది. రాష్ట్రంలోనే మలేరియా కేసులు అత్యధికంగా నమోదవుతున్నా... ఐదు జిల్లాల్లో మనది రెండో స్థానంలో ఉంది. జిల్లాలోని కురుపాం, సాలూరు, బాడంగి, బొబ్బిలి, కొమరాడ, రామభద్రపురం, విజయనగరం మండలాల్లో అత్యధికంగా మలేరియా కేసులు నమోదవుతున్నట్లు అధికారిక లెక్కలే చెబుతున్నాయి.

ప్రతిభ

జనరల్ స్టడీస్

భారతదేశ చరిత్ర

భారత జాతీయోద్యమం

✪ వందేమాతర ఉద్యమానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం ఏది?
ఎ) ఆంధ్రాలో కాకినాడ బాంబు కేసు సంఘటన జరిగింది.
బి) తమిళనాడులో చిదంబరం పిళ్లై స్వదేశీ స్టీమ్ నావిగేషన్ కంపెనీని స్థాపించారు.
సి) ఆంధ్రాలో బిపిన్ చంద్రపాల్ ఉద్యమాన్ని ప్రచారం చేశారు.
డి) పి.సి. రే బెంగాల్ స్వదేశీ కెమికల్ స్టోర్స్ స్థాపించారు.
1) ఎ, బి సరైనవి 2) బి, సి సరైనవి
3) బి, సి, డి సరైనవి 4) అన్నీ సరైనవి
జవాబు: 3

'దేశ భక్తుల్లో రాజు'గా పేరుగాంచింది...?

1. భారతదేశంలో ఏర్పడిన తొలి రాజకీయ సంస్థ ఏది?
1) అకడెమిక్ అసోసియేషన్
2) బెంగాల్ భూస్వాముల సంఘం
3) బెంగాల్ బ్రిటిష్ ఇండియా సంఘం
4) బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ బెంగాల్

2. అకడెమిక్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) హెన్రీ డిరోజియో 2) చార్లెస్ డికెన్స్
3) థియోడర్ డికెన్స్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

3. కింది సంస్థలను, వాటి స్థాపక సంవత్సరాలతో జత చేయండి.
I) బెంగాల్ బ్రిటిష్ ఇండియన్ అసోసియేషన్ A) 1870
II) బొంబాయి అసోసియేషన్ B) 1853
III) మద్రాస్ నేటివ్ అసోసియేషన్ C) 1852
IV) పూనా సార్వజనిక సభ D) 1851
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-C, II-B, III-D, IV-A
4) I-D, II-C, III-B, IV-A

4. లండన్ ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించింది ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) దాదాభాయ్ నౌరోజీ
3) ఎం.జి. రనడే 4) విలియం వెడ్డర్‌బర్న్

5. 1876 లో సురేంద్రనాథ్ బెనర్జీ ఎవరితో కలిసి ఇండియన్ అసోసియేషన్‌ను స్థాపించారు?
1) జి.వి. జోషి 2) ఆనందమోహన్ బోస్
3) శిశిర్‌కుమార్ ఘోష్ 4) కె.టి. తెలాంగ్

6. 1884 లో మద్రాస్ మహాజన సభను స్థాపించింది ఎవరు?
1) సుబ్రహ్మణ్య అయ్యర్ 2) సుబ్రహ్మణ్య భారతి
3) వాంఛి అయ్యర్ 4) గాజుల లక్ష్మీనరసు

7. ఆధునిక జాతీయతాభావ పితామహుడిగా ప్రసిద్ధిగాంచిన వ్యక్తి ఎవరు?
1) గాంధీజీ 2) స్వామి దయానంద
3) స్వామి వివేకానంద 4) దాదాభాయ్ నౌరోజీ

8. 'ఇల్బర్ట్ బిల్లు భారతీయులకు నేర్పిన గుణపాఠాన్ని విద్యావంతులైన భారతీయులెవరూ మర్చిపోరు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) క్రిస్టోదాస్ పాల్ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) థాంప్సన్ గారట్

9. 1883 లో కలకత్తాలో ఇండియన్ నేషనల్ కాన్ఫరెన్స్ నిర్వహించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) గోపాలకృష్ణ గోఖలే
3) సురేంద్రనాథ్ బెనర్జీ 4) పండిత అయోధ్యనాథ్

10. భారత జాతీయ కాంగ్రెస్‌కు సంబంధించి సరికానిది?
1) రక్షక కవాట సిద్ధాంతాన్ని అమలు చేయడానికి హ్యూమ్ కాంగ్రెస్‌ను స్థాపించారు.
2) కాంగ్రెస్‌ను అల్ప సంఖ్యాక వర్గాల సంస్థగా విలియం వెడ్డర్‌బర్న్ వ్యాఖ్యానించారు.
3) కాంగ్రెస్ అంతాన్ని చూడటమే తన ధ్యేయం అని లార్డ్ కర్జన్ వ్యాఖ్యానించారు.
4) భారత జాతీయ కాంగ్రెస్ తొలి కార్యదర్శిగా ఎ.ఒ. హ్యూమ్ వ్యవహరించారు.

11. తొలి జాతీయ కాంగ్రెస్ సమావేశానికి హజరైన సభ్యుల సంఖ్య?
1) 76 2) 78 3) 72 4) 79

12. భారత జాతీయ కాంగ్రెస్ చరిత్ర పుస్తక రచయిత?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) భోగరాజు పట్టాభి సీతారామయ్య
4) విలియం వెడ్డర్‌బర్న్

13. కింది అంశాలను జతపరచండి.
I) జార్జి యూలె A) మద్రాస్
II) బద్రుద్దీన్ త్యాబ్జి B) అలహాబాద్
III) సరోజినీ నాయుడు C) నాగ్‌పూర్
IV) పి. ఆనందాచార్యులు D) కాన్పూర్
1) I-A, II-B, III-C, IV-D
2) I-B, II-A, III-D, IV-C
3) I-B, II-A, III-C, IV-D
4) I-D, II-B, III-A, IV-C



- రచయిత
బి. నాగరాజు
అసిస్టెంట్ ప్రొఫెసర్

14. 'ఇండియా' అనే పత్రికను ప్రారంభించింది ఎవరు?
1) విలియం వెడ్డర్‌బర్న్ 2) జార్జి యూలె
3) దాదాభాయ్ నౌరోజీ 4) చార్లెస్ బ్రాడ్‌లా

15. 1924 లో గాంధీజీ అధ్యక్షత వహించిన కాంగ్రెస్ సమావేశం ఏది?
1) వార్ధా 2) గయ 3) కలకత్తా 4) బెల్గాం

16. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడు కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఉన్నదెవరు?
1) గాంధీజీ 2) నెహ్రూ
3) జె.బి. కృపలానీ
4) భోగరాజు పట్టాభి సీతారామయ్య

17. మితవాద యుగానికి సంబంధించి కిందివాటిలో సరైన అంశం?
1) గోపాలకృష్ణ గోఖలే మితవాద నాయకుడు.
2) ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన విధానాలు అనుసరించారు.
3) వెల్బీ కమిషన్‌ను నియమించారు.
4) రొట్టె కోసం పోరాడిన మితవాదులు రాళ్లు కూడా సంపాదించ లేకపోయారని తిలక్ విమర్శించారు.

18. బ్రిటిష్ పాలనను భారతదేశం మీద నిరంతరం సాగుతున్న విదేశీ దండయాత్రగా వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) బాలగంగాధర తిలక్
3) లాలాలజపతిరాయ్ 4) బిపిన్ చంద్రపాల్

19. వాయిస్ ఆఫ్ ఇండియా పత్రికను, భారత తంతి సమాచార సంఘాన్ని స్థాపించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) ఎ.ఒ. హ్యూమ్
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఆర్.సి. దత్

20. భారత జాతీయ కాంగ్రెస్‌కు ఆ పేరు సూచించింది ఎవరు?
1) ఎ.ఒ. హ్యూమ్ 2) డబ్ల్యూ.సి. బెనర్జీ
3) దాదాభాయ్ నౌరోజీ 4) గోపాలకృష్ణ గోఖలే

21. బ్రిటన్ పార్లమెంటుకు ఎన్నికైన తొలి భారతీయుడిగా పేరొందిన దాదాభాయ్ నౌరోజీ ఏ నియోజకవర్గం నుంచి గెలిచారు?
1) సెంట్రల్ ప్రావిన్సిస్ 2) సెంట్రల్ ప్రిన్స్‌బరి
3) సెంట్రల్ బ్రిస్టల్ 4) ఏదీకాదు

22. 'స్వదేశీ' అనే పదాన్ని తొలిసారిగా తీర్మానించింది, ప్రతిపాదించింది ఎవరు?
1) అరవిందో ఘోష్ 2) స్వామి వివేకానంద
3) దాదాభాయ్ నౌరోజీ
4) స్వామి దయానంద సరస్వతి

23. 1892 భారత కౌన్సిళ్ల చట్టాన్ని 'బిక్షగాడి జీవితం లాంటిది' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) దాదాభాయ్ నౌరోజీ 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) ఫిరోజ్ షా మెహతా

24. 'ఎ నేషన్ ఇన్ మేకింగ్' అనే గ్రంథ రచయిత ఎవరు?
1) సురేంద్రనాథ్ బెనర్జీ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) దాదాభాయ్ నౌరోజీ

25. మహారాష్ట్ర సోక్రటీస్‌గా బిరుదు పొందిన వ్యక్తి ఎవరు?
1) నానా ఫడ్నవీస్ 2) తిలక్
3) ఫిరోజ్ షా మెహతా 4) గోపాలకృష్ణ గోఖలే

26. రాజద్రోహ నేరంపై అరెస్ట్ అయిన తొలి భారతీయుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) భగత్‌సింగ్ 4) చంద్రశేఖర్ ఆజాద్



27. 1905 లో 'సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ' అనే సంస్థను స్థాపించింది ఎవరు?
1) గోపాలకృష్ణ గోఖలే 2) తిలక్
3) భగత్‌సింగ్ 4) సురేంద్రనాథ్ బెనర్జీ

28. గోపాలకృష్ణ గోఖలేను 'భారతదేశపు వజ్రం'గా పేర్కొన్నది ఎవరు?
1) గాంధీజీ 2) తిలక్
3) దాదాభాయ్ నౌరోజీ 4) కె.ఎం. ఫణిక్కర్

29. 1905 లో అతివాదం తలెత్తడానికి కారణం కాని అంతర్జాతీయ సంఘటన ఏది?
1) ఇటలీ అబిసీనియా చేతిలో ఓడిపోవడం
2) రష్యా జపాన్ చేతిలో ఓడిపోవడం
3) రష్యాలో శూన్యవాదం తలెత్తడం
4) 1905 లో కర్జన్ బెంగాల్ విభజన చేయడం

30. 1858 విక్టోరియా మహారాణి ప్రకటనను భారతదేశంలో మానవ హక్కుల మాగ్నా కార్టాగా పేర్కొన్నది ఎవరు?
1) ఫిరోజ్ షా మెహతా 2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) గోపాలకృష్ణ గోఖలే 4) దాదాభాయ్ నౌరోజీ

31. 'దేశ భక్తుల్లో రాజు'గా పేరొందిన జాతీయ నాయకుడు ఎవరు?
1) తిలక్ 2) లాలాలజపతిరాయ్
3) బిపిన్ చంద్రపాల్ 4) భగత్‌సింగ్

32. అమెరికా నుంచి హోంరూల్ ఉద్యమాన్ని నడిపిన నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బాలగంగాధర తిలక్
3) బిపిన్ చంద్రపాల్ 4) దర్శి చెంచయ్య

33. 1906 లో కలకత్తాలో శివాజీ ఉత్సవాలను రాజకీయ పండుగగా నిర్వహించిన వ్యక్తి ఎవరు?
1) బిపిన్ చంద్రపాల్ 2) అరవిందో ఘోష్
3) బాలగంగాధర తిలక్ 4) ఎవరూ కాదు

34. వందేమాతరం (ఉర్దూ), పీపుల్ (ఆంగ్లం) పత్రికలను నిర్వహించింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) బిపిన్ చంద్రపాల్
3) లాలాలజపతిరాయ్ 4) శిశిర్‌కుమార్ ఘోష్

35. భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి 'పైసా ఫండ్' ఏర్పాటు చేసింది ఎవరు?
1) బాలగంగాధర తిలక్ 2) గోఖలే
3) లాలాలజపతిరాయ్ 4) సుభాష్ చంద్రబోస్

36. మాజినీ (ఇటలీ)ని తన రాజకీయ గురువుగా పేర్కొన్న అతివాద నాయకుడు ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) బిపిన్ చంద్రపాల్
3) తిలక్ 4) లాలా హరదయాళ్

37. 'మనపై పడే ప్రతీ దెబ్బ ఆంగ్లేయులు స్వయంగా నిర్మించుకుంటున్న శవపేటికలోకి దిగుతున్న ఒక్కొక్క మేకు' అని వ్యాఖ్యానించింది ఎవరు?
1) ఆంధ్ర కేసరి 2) పంజాబ్ కేసరి
3) మైసూర్ పులి 4) లోకమాన్య

38. సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని 1921 లో స్థాపించిన నాయకుడు ఎవరు?
1) మదన్ మోహన్ మాలవీయ
2) లాలాలజపతిరాయ్
3) అరవిందో ఘోష్ 4) గోపాలకృష్ణ గోఖలే

39. న్యూ ఇండియా అనే ఆంగ్ల వార పత్రికను స్థాపించింది ఎవరు?
1) అనిబిసెంట్ 2) బిపిన్ చంద్రపాల్
3) అరవిందో ఘోష్ 4) అంబేడ్కర్

40. పాండిచ్చేరి యోగిగా పేరొందిన అతివాది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) బాలగంగాధర తిలక్

41. వందేమాతర ఉద్యమ కాలంలో 'అమర్‌సోనార్ బంగ్లా' గీతాన్ని రచించింది ఎవరు?
1) బంకించంద్ర ఛటర్జీ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) లాలాలజపతిరాయ్

42. ఇండియన్ నేషనలిజం అనే గ్రంథ రచయిత ఎవరు?
1) తిలక్ 2) అరవిందుడు
3) రవీంద్రనాథ్ ఠాగూర్ 4) బిపిన్ చంద్రపాల్

43. వందేమాతర ఉద్యమ కాలంలో నెలకొల్పిన బెంగాల్ జాతీయ కళాశాల తొలి ప్రిన్సిపాల్ ఎవరు?
1) సుభాష్ చంద్రబోస్ 2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) అరవిందో ఘోష్ 4) రాస్‌బిహారీ బోస్

44. ఏ రోజును జాతీయ సంతాప దినంగా పాటిస్తారు?
1) 1905 అక్టోబరు 6 2) 1905 అక్టోబరు 16
3) 1919 ఏప్రిల్ 6 4) 1909 ఏప్రిల్ 16

45. భారతదేశంలో పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1853 2) 1883 3) 1886 4) 1892

46. భారత జాతీయ కాంగ్రెస్ తొలి నామం?
1) ఇండియన్ యూనియన్
2) ఇండియన్ అసోసియేషన్
3) ఇండియన్ నేషనల్ యూనియన్
4) ఇండియన్ నేషనల్ లీగ్

47. 1909 నాటి ఆలీపూర్ బాంబు కేసులో అరెస్టయిన అరవిందో ఘోష్‌ను నిర్దోషిగా నిరూపించింది ఎవరు?
1) చిత్తరంజన్ దాస్ 2) మోతీలాల్ నెహ్రూ
3) జవహర్‌లాల్ నెహ్రూ 4) తేజ్‌బహదూర్ సప్రూ

48. ది లైఫ్ డివైన్, సావిత్రి గ్రంథాలను రచించింది ఎవరు?
1) అరవిందుడు 2) రవీంద్రుడు
3) తిలక్ 4) సుబ్రహ్మణ్య భారతి

49. ఢిల్లీలో స్వదేశీ/ వందేమాతర ఉద్యమానికి నాయకత్వం వహించిన వ్యక్తి ఎవరు?
1) తిలక్ 2) జోగేష్ చంద్ర ఛటర్జీ
3) సయ్యద్ హైదర్‌రజా 4) మోతీలాల్ నెహ్రూ

50. 1905 జులై 19 న బెంగాల్ విభజన జరిగింది. ఇది ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చింది
1) 1905 అక్టోబరు 16 2) 1906 అక్టోబరు 16
3) 1905 ఏప్రిల్ 6 4) 1906 ఏప్రిల్ 6

51. 1905 లో బెనారస్‌లో జరిగిన మొట్టమొదటి భారత పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?
1) లాలాలజపతిరాయ్ 2) ఎన్.ఎం. లొఖాండే
3) రమేష్‌చంద్ర దత్ 4) దాదాభాయ్ నౌరోజీ

జవాబులు

1-2	10-2	19-2	28-2	37-2	46-3
2-1	11-3	20-3	29-4	38-2	47-1
3-4	12-3	21-2	30-2	39-2	48-1
4-2	13-2	22-3	31-1	40-3	49-3
5-2	14-3	23-4	32-1	41-2	50-1
6-1	15-4	24-1	33-3	42-4	51-3.
7-3	16-3	25-4	34-3	43-3	
8-4	17-4	26-1	35-1	44-2	
9-3	18-1	27-1	36-1	45-3	

- Reddi Guruswamy

Q: Sir, I want to improve myself in good English. Please tell me the essay writing skill (is there any tricks).

A: First, plan your essay. That is, write down all the points you wish to include in your essay. Look at all the points carefully. If you find two or more points of the same kind, put them all together at one place, and renumber all the points. Then prepare a rough copy of the essay you want.

★ **Remember:** It should begin with an introduction of the topic. Suppose you are writing an essay on 'Corruption in India'. You begin with the definition of corruption, write how many forms of corruption can be there. In the next paragraph, explain each form of corruption. Then in the next para, write about the type of corruption that is most prevalent in India. In each paragraph, give specific examples of corruption of each type in India. Discuss them thoroughly. Then in the next paragraph, suggest the ways and means of eradicating corruption in India. Mention further, how long it will take to root out corruption in India. The last para is the concluding para, where you summarize the points you have discussed in detail. This is how you go about writing an essay. It, however, needs a lot of practice.

Pillalamarri Ashok

Q: Sir, where should we use "due to, owing to, because of"?

A: In the present-day English, you can use all of them anywhere you like, including at the beginning of a sentence.

Eg: Due to heavy rain, the college has been closed = Owing to heavy rain the college has been closed = Because of heavy rain, the college has been closed.

ప్రతిభ SPOKEN ENGLISH 954

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...
స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.
Email your questions to: pratibhadesk@eenadu.net



Writer
- M. Suresan

Q&A I would rather die than...



- T. Parshuram, Karimnagar

Q: Sir, kindly explain about would and over. I can't understand both of them how to use.

A: Please note that explain is not followed by about. It is just 'explain'.

Uses of would:

1) In indirect speech, mostly would is used as the past form of will.

Eg: He said, 'I will come'. Indirect speech: He said that he <u>would come</u>.

2) 'Would' in the question form expresses a formal and polite request (విన్నపం).

Eg: Would you lend me your pen please?

3) 'Would' is sometimes used with the meaning of wish (కోరిక).

Eg: I would he were here now. (= I wish he were....).

4) 'Would' sometimes expresses a preference (ఒకదానికంటే ఇంకొకదాన్ని ఎక్కువ ఇష్టపడటం).

Eg: I would rather die than tell a lie.

5) 'Would' is used for unreal situations (ప్రస్తుతం అసాధ్యమైనవి).

Eg: I would like to visit America. (not possible right now).

6) It expresses an improbable (ఇప్పుడు జరగని) condition:

Eg: If he came here now, I would be happy. (No chance of his coming here now, and no chance of my feeling happy)

7) 'Would' with 'not' means refusal to do something.

Eg: I would never do that in my life (ఎప్పటికీ చేయను).

- Sanjeev Naddunuri

Q: Sir please say in English - వాళ్లు మా అందరినీ ఔట్ చేశారు.

A: They got / had all of us out.

- Eswar

Q: Sir can we use 'as' after words like elected, considered, called and, appointed?

Ex: Eswar was appointed as CEO.

A: Usually 'as' is not used after, appoint, call, consider, elect and promote. However, nowadays, as is being used after 'appoint, elect and promote'. Strictly speaking it is wrong. The proper sentence is, 'Eswar was appointed CEO'.

Q: Sir can we use gerund after verbs like enjoy, admit, deny, stop, appreciate, regret, avoid and consider?

A: Enjoy, admit, deny and stop - these verbs are usually followed by either a <u>noun</u> or an '-ing' form (gerund).

Eg: I enjoyed the trip (noun).

★ I enjoyed spending (gerund) time with my friend. So is the case with admit, deny and stop.

Eg: a) He admitted his mistake (noun) / He admitted committing (gerund) the crime.

b) He denied participation (noun) in the party. He denied participating (gerund) in the crime. Sometimes 'deny' is followed by a clause beginning with 'that'.

Eg: He denied that he had stolen the book.

c) He has stopped his morning walks (noun). He has stopped taking (gerund) walking in the mornings.

★ Same is the case with appreciate, regret, avoid, and consider.



- Ashok Pyarasani

Q: Sir, why don't we use " to" in this sentence I am going to home?

A: That is a matter of usage (వాడుక). Usage is more powerful than grammar. Not using 'to' before home is a matter of usage.

Should conveys an...

- Madhusudhan, Chintalapudi

Q: Sir, please let me know the difference between similar and identical. How to use them?

A: If two or more things resemble one another in shape, and not necessarily in size, they are similar. Identical means being similar and of the same size exactly. If a child is similar to either of its parents, it resembles them, but they may not be the same size. Identical means that they are the same appearance, and the same size.

Q: Sir, please explain the following

1) How to use should and could?

2) What is the difference between urge and ask?

A: 1) Should is used i) as the future from the past (direct speech 'shall' becomes 'should' in indirect speech, sometimes would), especially in indirect speech, ii) it conveys an order/ duty/ necessity.

Eg: a) You should do it immediately (Order).

b) I should be at office by 10 (Duty).

c) I should be at the station by 10, or I will miss the train (Necessity).

d) It conveys probability too. **Eg:** He should be knowing about it (probably he knows about it).

✪ ***COULD*** is i) the past form of can. It means being able to do something in the past.

Eg: He could help me (He had the ability to help me. (But he might or might not have helped me).

Eg: I <u>thought</u> that he <u>could help</u> me.

ii) It is used in indirect speech too, in place of can.

Eg: He said, 'I think he <u>can help</u> her'. **Indirect speech:** He said that he <u>could help</u> her.

iii) 'Could' expresses for probability.

Eg: He could be dangerous (= it is probable that he will cause danger).

iv) 'Could' in the question form expresses the politest form of request.

Eg: Could you please help me?

2) Urge = Ask very strongly. 'Urge' means encourage too. 'Ask' means simply telling somebody to do something.

Vocabulary

1. Appropriate = proper/ suitable (సరైన).

Eg: The title is appropriate for the movie

✪ Appropriate X Improper/ inappropriate (అనుచితమైన).

Eg: His behaviour at the dinner was very inappropriate.

2. Discriminate = a) recognize the difference between (తేడా కనిపెట్టడం).

Eg: Pets can discriminate between their owners and others.

b) Treat people unjustly on the basis of their religion, sex etc. (మతం, లింగ భేదం లాంటి అంశాలను బట్టి వివక్ష చూపించడం).

Eg: Present employment policies still discriminate against women.


✪ Discriminate X Impartiality/ justice. (నిష్పక్షపాతం/ న్యాయం)

3. Tenant = A person who takes land on lease or a house for rent (కౌలుదారుడు/ అద్దెకున్నవాళ్లు).

Eg: The tenant of the house is refusing to vacate the house.

✪ Tenant X Landlord / owner. (భూస్వామి/ సొంతదారు)

4. Sensible = Wise. (తెలివైన)



Eg: Her decision not to marry him is a sensible one.

✪ Sensible X Foolish.

Eg: His decision to give up the job is foolish.

5. Prestigious = Causing respect and admiration / having high status (ప్రతిష్టాత్మకమైన)

Eg: My friend holds a prestigious post in the government.

✪ Prestigious X insignificant (ప్రాముఖ్యం లేని, / modesty (నిరాడంబరత/ తక్కువైన).

Eg: His earnings are insignificant.

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

ఆర్మీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

విజయనగరం రింగురోడ్డు, న్యూస్‌టుడే: విజయనగరం వేదికగా రాజీవ్ క్రీడా మైదానంలో అక్టోబర్ ఆరు నుంచి 17వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి విజయనగరం జిల్లా నుంచి పాల్గొనే అభ్యర్థులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఎం.సత్యనారాయణ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఇటీవల ఎయిర్‌ఫోర్స్ అభ్యర్థులకు నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ తరగతులు ఇవ్వడం ప్రారంభించామని, త్వరలో ఆర్మీ అభ్యర్థులకు సైతం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు కార్యాలయానికి దరఖాస్తులు అందజేయాలన్నారు. నిబంధనలకు అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. నెలరోజుల పాటు ఉచిత శిక్షణ ఉంటుందని, తద్వారా ఎంపికల్లో ప్రతిభకు పదును పెట్టే అవకాశం మరింత సులభతరమవుతుందన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. ఇతర వివరాల కోసం 08922-273768 నెంబర్‌లో సంప్రదించాలని, లేదా కలెక్టరేట్ వెనుక భాగంలో ఉన్న కార్యాలయానికి రావచ్చునని పేర్కొన్నారు.

'గిరిజనులపై ఎమ్మెల్యే వైఖరి తగదు'

పార్వతీపురం, న్యూస్‌టుడే : గిరిజనులు ప్రస్తావించిన సమస్యలకు పరిష్కారం చూపించకుండా, గిరిజన విశ్వవిద్యాలయం ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన చేయడాన్ని ప్రశ్నించిన ఏపీ గిరిజనసమాఖ్య నాయకుల పట్ల శృంగవరపుకోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారి వ్యవహరించిన తీరు అభ్యంతరకరంగా ఉందని ఆ సమాఖ్య జిల్లా గౌరవాధ్యక్షుడు అర్జునదొర, ఉపాధ్యక్షుడు దుక్క సీతారాం పేర్కొన్నారు. శనివారం ఈమేరకు ఒక ప్రకటనలో.. గిరిజన నాయకుల పట్ల ఎమ్మెల్యే వ్యవహరించిన తీరు సరిగా లేదన్నారు. విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్న స్థలంలో గిరిజనులు వ్యవసాయం చేసుకుంటున్నారని, వారి జీవనోపాధికి భంగం కలగకుండా ప్రత్యామ్నాయం చూపించి, పనులు చేపట్టాలని ఎంతో కాలంగా కోరుతున్నట్లు తెలిపారు. ఇవేవి పరిష్కరించకుండా శుక్రవారం శంకుస్థాపన చేయడాన్ని సంఘం అధ్యక్షుడు అప్పలరాజుదొర నేతృత్వంలో ప్రతినిధులు ప్రశ్నించారన్నారు. ఇందుకు సమాధానం చెప్పకపోగా, గిరిజనుల ప్రతినిధులను మాటలు నేర్చుకోవాలంటూ ఎమ్మెల్యే ఆక్షేపించారని ఆరోపించారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబ ర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగజాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవీ - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయుతరమా – బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు – మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ – సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ – టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ – మ్యాకోరోని చీజ్ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ – ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణుసహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు: ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా: ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, మధ్యాహ్నం: 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, సాయంత్రం: 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని: ఉదయం: 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, మధ్యాహ్నం: 02-10 సినిమా : కరెంట్ తీగ, సాయంత్రం: 04-50 సినిమా: రేస్ గుర్రం, రాత్రి: 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO: ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, సాయంత్రం: 06-17 ది డార్క్‌నైట్, రాత్రి: 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

స్టార్ మూవీస్: ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, మధ్యాహ్నం: 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, సాయంత్రం:04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, రాత్రి: 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సీ జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB: ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, మధ్యాహ్నం: 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, సాయంత్రం: 05-49 సీడన్ రెక్స్, రాత్రి: 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD: ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, మధ్యాహ్నం: 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, రాత్రి: 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

రైతేరాజు

సైలేజి (పాతర గడ్డి): పచ్చిమేతను చిన్న ముక్కలుగా నరికి గుంతలో పాతరేయటాన్ని సైలేజి అంటారు. దీన్ని పశువులకు ఎండుమేతతో కలిపి పాలు పితికిన తరువాత లేదా పిండడానికి నాలుగు గంటల ముందు మేపాలి. ముదురు గోధుమ లేదా నలుపురంగు కలిగి, పులుపు వాసన వచ్చే సైలేజిని వాడకూడదు.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

పంటలకు పొటాష్ ప్రాధాన్యం

పైరుకు పొటాషియం పోషకం తగినంత మోతాదులో అందినపుడు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటుందని డాక్టర్ కేయల్.రావ్ గరికపాడు కేవీకే శాస్త్రవేత్తలు పి.వెంకట సుబ్బయ్య, జ్యోతి, రాజశ్రీ వివరించారు.

- ★ మొక్కల్లో జరిగే జీవ రసాయన క్రియలకు, ఆకుల్లో తయారైన పిండి పదార్థం ఇతర భాగాలకు చేరేందుకు, ఎంజైముల తయారీలోను పొటాష్ ఉపయోగపడుతుంది.
- ★ పైరుకు రోగ నిరోధక శక్తిని పెంచి పురుగులకు, తెగుళ్ళకు త్వరగా లొంగిపోకుండా చేస్తుంది. శాఖీయ భాగాలను, కాండాన్ని బలపరిచి నేలపై వాలిపోనీయదు.
- ★ గింజకట్టు పూర్తిగా బరువుగా ఉండి, గింజల నాణ్యత పెరుగుతుంది. ప్రత్యేకించి పండ్లు, కూరగాయల్లో ఉత్పత్తుల నాణ్యత పెరగడానికి దోహదపడుతుంది.
- ★ వర్షాభావ పరిస్థితులు, చలి వాతావరణం వంటి ప్రతికూల పరిస్థితులను పైరు తట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. పత్తి, మిరప, ఉల్లి, పసుపు, అల్లం, అరటి, వేరుసెనగ, కొబ్బరి మొదలైన పైర్లు పొటాష్‌ను అధికంగా తీసుకుంటాయి.

పొటాష్ లోపిస్తే..

- ★ ముదురు ఆకుల అంచులు ఆకుపచ్చని రంగు నుండి పసుపురంగుకు మారి ఎండిపోవడం, ఆకుల మొనలు గోధుమ రంగుకు మారి దిగువ భాగానికి విస్తరిస్తాయి.
- ★ పెరుగుదల నెమ్మదిగా ఉండి మొక్క గిడసబారుతుంది. కాండం బలంగా ఉండక సులభంగా వాలిపోతుంది.
- ★ త్వరితంగా చీడపీడలకు గురవుతుంది. దీంతో పంట నాణ్యత, దిగుబడి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయ పంటల్లో రంగు, రుచి, వాసన, రవాణాలో నిల్వ ఉండే గుణం బాగా క్షీణిస్తాయి.
- ★ పైర్లకు పొటాష్ పోషకాన్ని మ్యూరేట్ ఆఫ్ పొటాష్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి సూటి ఎరువుల ద్వారా గాని పొటాష్ ఉన్న కాంప్లెక్స్ ఎరువుల ద్వారా గాని వేసి అందించవచ్చు.
- ★ మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం క్లోరైడ్) ఎరువు పూర్తిగా నీటిలో కరుగుతుంది. ఇందులో 60శాతం పొటాష్, 48శాతం క్లోరైడ్ ఉంటుంది. సాధారణంగా తెల్లని స్ఫటికాలుగా ఉంటుంది.
- ★ ముడి పదార్థం లభించిన ప్రదేశాన్ని బట్టి ఎరుపు, తెలుపు కలిపిన చిన్న పలుకులుగా ఉండవచ్చు. ఇది అన్ని రకాల నేలల్లో సాధారణ పైర్లకు వేసుకోవచ్చు.

క్లోరైడ్ వల్ల నాణ్యత దెబ్బతినే పొగాకు, బంగాళదుంప పైర్లకు మాత్రం వేయరాదు. ఈ పైర్లకు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం సల్ఫేట్) లో 50శాతం పొటాష్‌తో పాటు 18 శాతం గంధకం ఉంటుంది. ఇది నీటిలో పూర్తిగా కరుగుతుంది. ఇది అన్ని రకాల పైర్లకు వాడుకోవచ్చు. కానీ దీని ధర మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కన్నా ఎక్కువగా ఉంటుంది. నాణ్యత కోసం పొగాకు, బంగాళదుంప, నిమ్మ, ద్రాక్ష, అరటి, మిర్చి పైర్లకు వాడుకోవచ్చు. పొటాష్ ఎరువులను మెట్ట పైర్లల్లో ఒకేసారి, మాగాణి ఆరుతడి పైర్లల్లో రెండు సార్లుగా విభజించి వేసుకోవాలి.


పొటాష్ లోపించిన ఆకు

మార్కెట్‌లో పొటాష్ ఎరువులు

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (60శాతం), సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (50శాతం), 15-15-15, 14-35-14, 12-32-16, 10-26-26, 17-17-17, 19-19-19, 14-28-14 మొదలైనవి.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు (వ్యవసాయం)

వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలిగితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాలు ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి: ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలి గిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశు వైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా వ్యాధి: పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధిబారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

– న్యూస్‌టుడే, పాలకోడేరు

EENADU THE WAY CLASSIFIEDS


వుడా ప్లాట్స్ విజయనగరం సిటీకి చేరువలో తక్కువ ధరలో L.P. నెం. స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. సైట్ విజిట్ కోసం. ✆ 8143172737.

స్మార్ట్‌సిటీ విశాఖలో బొద్దాంనందు టేకు మొక్కలతో కూడిన స్థలాలు అమ్మబడును. ఫ్రీ మెయింటెన్స్ స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 90639 41668.

విజయనగరంలో ఉడా గేటెడ్ కమ్యూనిటీ నందు ఇండివిడ్యువల్ మరియు డూప్లెక్స్ ఇల్లు అమ్మకంనకు కలదు. 2 BHK Starts From 18.99 Lakh 90, 167, 200 ఖాళీస్థలం కలవు. Cont: 9704106467, 9542653111.

SHOP FOR SALE

పాలకొండ RTC కాంప్లెక్స్ దరి పడమర రోడ్డునకు ఆనుకొని నూతనముగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణము Shops for sale. ✆ 9848034900, 7981561299.



24x45 (1080 Sft) Commercial Space Suitable for Banks, Offices, Showrooms. Beside ICICI Bank, Kothagraharam Junction, VZM. C: 9441013706.

VZM టౌన్‌లో PSR కాలనీ Makhamansion అపార్ట్‌మెంట్ Ist ఫ్లోర్ 2 BHK (Opp) Park Govt Jr College. Preferable Govt Employ. Cont: 9866621874.

అనకాపల్లి మెయిన్‌రోడ్‌లో గ్రౌండ్‌ఫ్లోర్ 3000 అడుగులు మొదటి ఫ్లోర్ 3000 అడుగులు రెండవ ఫ్లోర్ 3000 అడుగులు ఈ 3 ఫ్లోర్లు మొత్తంగాగాని విడిగాగాని అద్దెకి ఇవ్వబడును. Ph: 9848186835, 9848160667, 9885385995.

విజయనగరం, కంటోన్మెంట్, సెయింట్ జోసెఫ్ స్కూల్ వెనుక 2 BHK ఇండివిడ్యువల్ హౌస్, గ్రౌండ్ ఫ్లోర్, మునిసిపల్ కొళాయి, కార్ పార్కింగ్‌తో సహా అద్దెకు కలదు. అద్దె: 7000/- Con: 9492520459.

VZM టౌన్ MRO ఆఫీస్ (Opp) న్యూబిల్డింగ్ నందు 1st ఫ్లోర్ 2000 Sft, 2nd ఫ్లోర్ 2000 Sft కమర్షియల్ షాపులు అద్దెకు కలవు. (బ్యాంకులకు, ఆఫీసులకు, ఏజెన్సీలకు అనుకూలం) Cont: 9440306691, 8019119104.

COMMERCIAL

Shop For Rent in Cellor of RK Palace, Mayuri Junction, Vizianagaram. C: 9440993464, 9440356243.



Wanted Roomboys & Housekeeping Boys Food & Accommodation at Hotel in Gajuwaka Visakhapatnam. Contact: 99851 90996.

Wanted Homeopathic Doctors for Homeo Trends Super Speciality Homeo Clinic, Vizag. Exp/Freshers can apply ✆ 9603854444.

"Wanted" "Wanted" experienced Sales Men for Generic Medical Shops at Vizag experienced 10K to 12K. ✆ 7075341117, 9393100999.

Wanted Off Staff (M/F). For AGL College, near RTC Complex, VZM. Salary 6000 to 12000. Cell: 8919377992.

Required Any Female Graduate Persons to Work in Auditor Office in VZM. Tally Preferable Cont: 9490869301.

రామకృష్ణ ఓల్డేజ్ హోం హైద్రాబాద్‌కు సూపర్‌వైజర్లు అకౌంటెంట్లు మేనేజర్లు OC/BCలు కావలెను. భోజనం + వసతి, మంచి జీతం కలదు. వయస్సు: 30 - 50 సం॥ చదువు: 10th - డిగ్రీ. నాగోల్ ✆ 9505124000/ 9505125000.

శ్రీ సౌత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-35 సం॥ వయస్సుగల స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీతం: 10 వేలు. హుకుంపేట, రాజమండ్రి. ✆ 77308 88377, 99851 25809.

హైద్రాబాద్ వృద్ధాశ్రమంలో 24 గం॥ పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, కావలెను. భోజన వసతితోపాటు 8-9 వేల జీతం ESI, PF సౌకర్యం కలదు. 8143071029/ 9603571029

బొమ్మన ఎక్స్‌ప్రెస్ షాపింగ్ మాల్‌లో పనిచేయుటకు సేల్స్‌మేన్, గర్ల్స్, హెల్పర్స్, సెక్యూరిటీగార్డ్స్ కావలెను. పాతబొమ్మన ఎదురుగా, మేడపైన, M.G.రోడ్, VZM.

ప్రముఖ కంపెనీలో అర్జెంటుగా కావలెను. సి.సి.టి.వి-2, ఎలక్ట్రికల్-2, కంప్యూటర్ హార్డ్‌వేర్-2, టెక్నీషియన్స్. కె.వి.ఆర్. మాగ్నిఫికేషన్స్, లయన్స్ క్లబ్ దరి, VZM. 9440146559, 9989370981.

Kelvinator Water Purifiers నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం 8 to 12000 /- + ఇన్‌సెంటివ్స్ డీలర్‌షిప్ కొరకు సం॥ 7997698298.

తోటపనివారు కావలెను. తెలంగాణ తోటలో ఉండి వ్యవసాయ పని చేయుటకు. ఫోన్: 9908003300 jobapphyd@gmail.com

Wanted Home Tutor for 9th Class. Cont No: 9885831533, 9652665424.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 185 /- మాత్రమే
సంప్రదించండి: 9000866020, 8008709765

ఫైనాన్స్ కం॥లో చేయుటకు సీనియర్, జూనియర్ అకౌంటెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, డేటా ఎంట్రీ, కలక్షన్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. జీ॥ 13 - 18 వేలు. రూం+మీల్స్ ఫ్రీ. Q: 10th to P.G. బైక్ సౌకర్యం కలదు. (M/F). 7097123016, 7097723016.

శ్రీ శ్రీనివాస రిసార్ట్స్‌లో మెంబర్‌షిప్ చేర్పించుటకు మార్కెటింగ్ ఆఫీసర్స్ కావలెను. అర్హత: ఇంటర్, స్త్రీ/పు॥లు సాయి గౌతమ్ స్కూల్ ప్రక్కన, గజపతినగరం. 9666927007.

AIR TEL ఆఫీసునందు టెలీకాలర్స్‌గా పనిచేయుటకు డిగ్రీ / ఇంటర్ P/F అమ్మాయిలు కావలెను. సం॥ M.R. గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా VZM. 7095360313, 7093012717.

అర్జంటుగా కావలెను: పవర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు B.Tech & dip, ITI (ఆల్‌బ్రాంచెస్), సేఫ్టీ, B.Sc, కెమిస్ట్రీ, ప్రొడక్షన్. జీ:- 10-40 వేలు. ✆ 90599 51150, 79935 03039.

పశ్చిమగోదావరి జిల్లా, తణుకులోగల దారం మిల్లులో పనిచేయుటకు ఆడ/మగ హెల్పర్స్ కావలెను. ఉచిత వసతి & భోజనం. వెంటనే సంప్ర॥ ✆ 94922 26931.

SKLM, VZM జిల్లాలలో ఉద్యోగ అవకాశములు. అర్హత: 10th, ఇంటర్, డిగ్రీ, డిప్లమో. జీతం ట్రైనింగ్‌లో 5 వేలు- 8 వేలు. తరువాత 20 వేలు- 25 వేలు+ బైక్. Cont: 8978046473.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

అపర్ణ టైర్స్ కార్ వీల్ ఎలైన్‌మెంట్ నేర్పించి స్టైఫండ్ ఇవ్వబడును. కారు టైర్లు విప్పటంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. వయస్సు 18-26 Y, 10th పాస్/ఫెయిల్. 8121666740, 8008868971.

ప్లైవుడ్ & హార్డ్‌వేర్ షోరూమ్‌లో వర్క్ చేయుటకు Staff కావలెను. సంప్రదించండి. వైభవ్ ప్లైవుడ్ & హార్డ్‌వేర్, M.G. రోడ్, విజయనగరం. సెల్: 9908288088.

అర్జంటుగా కావలెను. Vzm, SKLM వైజాగ్ ప్రైవేట్ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులలో పనిచేయుటకు 10th to MBA జీ: 15,000 to 30,000 ✆ 76808 45674, 70322 26195.

పవర్‌ప్లాంట్, స్టీలు, ఆటోమొబైల్ కం॥లలో పనిచేయుటకు ITI డిప్లొమా, బి.టెక్ (ఆల్‌బ్రాంచ్) ఫైర్ & సేఫ్టీ, సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, సెక్యూరిటీ (ఫుడ్+ వసతి) జీ:- 12,000 to 40,000 ✆ 88854 94368/ 76808 45674.

పైడిభీమవరం, వైజాగ్, Hyd ఫార్ములేషన్, MNC ఫార్మా కం॥లలో పనిచేయుటకు B.Sc, M.Sc, బి. ఫార్మా, M.ఫార్మా (QC, QA, R & D, ప్రొడక్షన్) ITI, డిప్లొమో, బి.టెక్ (ఆల్‌బ్రాంచ్) MBA (Fin & HR), స్టోర్స్ సూపర్‌వైజర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జీ: 11,000 to 38,000 ✆ 70361 39196/ 88854 94861.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (విశాఖపట్నం)లో ముసలివారికి సేవచేయుటకు (M/F) కావలెను. వయస్సు 20-50 సం॥ భోజనం, వసతి మంచి జీతం ✆ 9951481122/ 9951491122.

హైదరాబాద్‌లో నూతనంగా ప్రారంభం కానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్‌గా/ స్టాల్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా పని చేయుటకు కావలెను. & దోశ మాస్టర్లు/ కూరగాయల కటింగ్ మాస్టర్లు/ మాస్టర్ అసిస్టెంట్లు/ వంట మాస్టర్లు (ఆడ/మగ - నాన్‌వెజ్/ ఆంధ్రా బిరియానీ/పలావులు చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

HYD & Bng. నందు జాబ్ చేయుటకు 10th, Inter, ITI చదివినవారు అర్జెంటుగా కావలెను. Salary: 10 - 15,000. Accommodation Free. Cell: 8179486412.

మీ సొంత ఊరు/ మండలంలో పర్సనల్ లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన యువతి/యువకులు & టెలీకాలర్స్ కావలెను. ఆర్.యు.లోన్స్ డిస్ట్రిబ్యూషన్స్ సర్వీసెస్ ప్రై.లిమిటెడ్. ✆ 8374166683 / 7386719910.

బెంగుళూరు, హైదరాబాద్‌లలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. అర్హత: 10th పాస్, 8 గంటలు డ్యూటీ. జీతం: 12 నుండి 15 వేలు. సంప్రదించండి. ✆ 98660 99786.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

మక్కువలో ప్రముఖముగా ప్రారంభించు కొత్త హోటల్‌లో పనిచేయుటకు అనుభవం గల Cooks and Helpers కావలెను. Contact: 9603778027, 9550937135.

VZM టౌన్‌లో మెడికల్ షాపు యందు పనిచేయుటకు యువతీ యువకులు కావలెను. Cont: 9030506060.

10th P/F, Vizag Star Hotels నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. 6000/- మరియు ఉచిత వసతి, భోజనం. Bio-Dataతో సంప్ర॥ Lakshya Placement, VZM. 9676604005.

విజయనగరంలో కన్‌స్ట్రక్షన్ అవుతున్న బిల్డింగ్ / అపార్ట్‌మెంట్‌కు "వాచ్‌మెన్" కావలెను. Con: 9440804970, 9440805682.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325



దసరా రైలు యాత్రలు: 19/9/17 8 రో॥లు సంపూర్ణ కేరళ, కన్యాకుమారి, 8,800/- 10/10/17 10 రో॥లు ఢిల్లీ, ఆగ్రా, ఋషికేష్, "సీ" ట్రావెల్స్: 9032393835, 9985935597.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, పోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

15 రో॥ నవజ్యోతిర్లింగాల యాత్ర మరియు ద్వారక, షిరిడి, నాసిక్, ముంబాయి తేది. 31-10-17 పసుపతినాథ్ ట్రావెల్స్. Ph: 9676743487, 9394661433.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మానవీయ విలువలు బలపడాలి



దీపల్లి అప్పారావును సత్కరిస్తున్న నాటక పరిషత్

విజయగనరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: పిల్లల్లో మానవీయ నైతిక విలువలు బలపడాలని ప్రముఖ న్యాయవాది ఎస్.ఎస్.వి.ఆర్. ఎం.రాజు అన్నారు. రాంబార్కి అప్పలనాయుడు స్మారక బాలల నాటక పరిషత్ జిల్లా స్థాయి ఏకపాత్రాభినయ ప్రదర్శన పోటీలు శుక్రవారం రాత్రి స్థానిక కణపాక అంబేడ్కర్ భవనంలో నిర్వహించింది. ఈ పోటీలకు హాజరైన రాజు మాట్లాడుతూ గుణాత్మక విద్యతో పిల్లల్లో సత్‌ప్రవర్తన అలవడుతోందన్నారు. అటువంటి విద్య అందుకోవటంతో పాటు సమాజ పరిస్థితులు అవగతం చేసుకున్న పిల్లల్లో మంచి అలవాట్లు అలవడతాయన్నారు. పిల్లల్లో మంచి అలవాట్లు పెంపొందించే దిశగా చేస్తున్న ప్రయత్నంలో ఇటువంటి పోటీల ప్రదర్శన దోహదపడతాయని వాకర్స్ మాజీ గవర్నర్ డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు అన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త దీపిల్లి అప్పారావును సత్కరించారు. పోటీల్లో విజేతలైన వారికి పరిషత్ ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేసింది. కౌన్సిలరు కోండ్రు శ్రీనివాసరావు, డాక్టర్ వెంకటేశ్వర్రావు, కె.వి.శేషారావు, వాకర్ సి.ప్రకాశరావు, ఆర్.బి.రామానాయుడు, ఆర్.బి.రామానాయుడు, ఇమంది నర్సింగరావు, కోండ్రు కృష్ణారావు, మొయిది నారాయణరావు, కృష్ణవేణి, పెద్దింటి రమణ పాల్గొన్నారు.



ప్రశంసాపత్రం, జ్ఞాపికతో ఏకపాత్రాభినయ పోటీల విజేతలు

పుస్తకావిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్రమంత్రి అశోక్, పక్కన డీసీ శ్రీనివాసరావు

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ విజయనగరం డివిజన్ సంయుక్త సంచాలకులు ఎన్.శ్రీనివాసరావు సంకలనం, సంపాదకత చేసిన జీఎస్టీ(వస్తు సేవల పన్ను) యాక్టు పుస్తకాన్ని సింహాచలం దేవస్థాన ఆవరణలో కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి పి.అశోక గజపతిరాజు శనివారం ఆవిష్కరించారు. సింహాచలం దేవస్థాన ఆవరణలో తాను రాసిన పుస్తకాన్ని కేంద్రమంత్రి ఆవిష్కరించడం ఆనందగా ఉందని శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఉప సంచాలకులు డాక్టరు పి.సత్యకుమార్, ఆడిట్ ఉప సంచాలకులు డి.రాంబాబు, విజయనగరం డివిజన్ మేనేజరు పి.నారాయణ పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు



వంటకాలను పరిశీలిస్తున్న డీడీ రాజ్‌కుమార్

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధనారుసుంలు అందిస్తుందని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సునీల్‌రాజ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వం బోధనా రుసుంలు అందిస్తున్న కళాశాలలను శనివారం ఆయన పరిశీలించారు. భోజనం సక్రమంగా అందించాలని, వసతి పూర్తిస్థాయిలో ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఏటా కోట్లాది రూపాయల నిధులను విద్యార్థులకు ఉపకార వేతనాల రూపంలో అందిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలనే ప్రభుత్వం కోట్లాది రూపాయిలు నిధులు విడుదల చేస్తుందని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా కళాశాల యాజమన్యాలు చర్యలు తీసుకోవాలని, రుచికరమైన భోజనం అందించాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం అండగా ఉండి వారి ఉన్నత విద్యను చదువుకునేందుకు చేయూతనిస్తుందని చెప్పారు.

అనధికార భూమార్పిడిపై చర్యలు: ఆర్డీవో

పార్వతీపురం, న్యూస్‌టుడే: మండలాల్లోను, పట్టణాల్లోను వ్యవసాయ భూములను ఇళ్లస్థలాలుగా అనుమతి పొందకుండా మార్చిన వారిని గుర్తించి. . ఒకసారే పరిష్కరించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆర్డీవో బి.సుదర్శనదొర ఆదేశించారు. శనివారం పార్వతీపురంలోని తన కార్యాలయంలో డివిజను పరిధిలోని పదిహేను మండలాల తహసీల్దార్లతో సమావేశాన్ని నిర్వహించారు. రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. పలు మండలాల్లో అనధికార భూమార్పిడి వ్యవహారాలు ఉన్నాయని, ఇప్పటికే కొన్నింటిపై చర్యలు తీసుకున్నామని చెప్పారు. ఇంకా ఎక్కడైనా ఇటువంటి కేసులు ఉంటే వెంటనే స్పందించాలని ఆదేశించారు. రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో వస్తున్న ఫిర్యాదుల పరిష్కారానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నది అడిగితెలుసుకున్నారు. ముఖ్యమంత్రి, మంత్రి కార్యాలయాల నుంచి వచ్చిన ఫిర్యాదులపై పరిశీలన జరిపి సత్వరం పరిష్కరించాలన్నారు. కలెక్టరు కార్యాలయం నుంచి వస్తున్న ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయవద్దన్నారు. మండలాల్లోనే పరిష్కారాలను కనుగొంటే.. పైస్థాయి వరకు ఎవరూ వెళ్లరన్నారు. ఈ దిశగా యంత్రాంగాన్ని సన్నద్ధం చేయాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో ఏవో రామకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలి



ఖాతాదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న నాగేశ్వరావు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ ఖాతాదారుల సమస్య పరిష్కారానికి సెప్టెంబరు 17 డెడ్‌లైన్‌గా విధిస్తున్నామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వర్రావు అన్నారు. శనివారం సాయంత్రం ఎస్.కోట దేవీగుడి కూడలిలో అగ్రిగోల్డ్ బాధితుల రాష్ట్రవ్యాప్త చైతన్య యాత్రలో భాగంగా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరగకపోతే ప్రభుత్వానికి గట్టి గుణపాఠం చెబుతామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 10 నుంచి 15 వేల మంది బాధితులుంటారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే మరో ఉద్యమం నిర్మిస్తామన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కామేశ్వర్రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అగ్రిగోల్డ్ ఖాతాదారుల, ఏజెంట్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు మాట్లాడుతూ మరో వ్యక్తి చనిపోకూడదన్న ఉద్దేశంతో అందరినీ కలుపుకొని ఉద్యమిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవాధ్యక్షులు విశ్వనాథరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు ఈవీ నాయుడు, జిల్లా అధ్యక్షులు సూరప్పడు, స్థానిక నాయకులు మద్ది కృష్ణ, మాణిక్యం పాల్గొన్నారు.

> సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
> – గాంధీజీ

హాయ్! బుజ్జీ!!

జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ ☐☐☐
2. తాడో ☐☐
3. చదువూ ☐☐
4. ఊరూ ☐☐
5. అందం ☐☐
6. చీకూ ☐☐

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?

రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!

- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట


బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...

చింటు: ఆ వంద నాదే...

బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...

చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!

- **బి.రామారావు,** నిజామాబాద్



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?

- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?



పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ



పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!

దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!

విదేశం... విశేషం!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుందిది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్స్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.









■ రోమ్, నపుల్స్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పెద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.

■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్స్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.


మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?

- **సీఏ పద్మనాభరావు,** విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.

- **ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు,** హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్యా 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

బడిలో.. స్వచ్ఛ ఉత్సవం

(మొదటి పేజీ తరువాయి) పెంచుటకు పాఠశాల, పాఠశాల సముదాయం(స్కూల్ కాంప్లెక్స్), మండల స్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయనున్నారు. ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు ప్రతి పాఠశాలతో ఉత్సవాలు నిర్వహించి ప్రతీరోజు కార్యక్రమం నిర్వహణపై నివేదికలు, ఫొటోలు ప్రాజెక్టు అధికారికి అందజేయాలని సర్వశిక్షా అభియాన్ పీవో ఎస్.లక్ష్మణరావు వెల్లడించారు.

ఉత్సవాల నిర్వహణ ఇలా...

● సెప్టెంబరు 1న స్వచ్ఛ విద్యాలయంపై మండలస్థాయిలో జడ్పీటీసీ సభ్యులు, ఎమ్పీపీ, ఎమ్పీడీఓ, తహసీల్దారు, ఎంఈవో, పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో అవగాహన సదస్సు నిర్వహిస్తారు. ● 4న పాఠశాల స్థాయిలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఎస్ఎంసీ ఛైర్మన్, ఎస్ఎంసీ సభ్యులచే ఎ.ఎన్.ఎం, ఎ.డబ్ల్యూడబ్ల్యూ. మహిళా సభ్యులచే అవగాహన. ర్యాలీ ఏర్పాటు. ● 5న వన మహోత్సవం చేపడతారు. మొక్కలు నాటడం, మొక్కలు వలన ఉపయోగాలు, నాటిన మొక్కలు దత్తత కార్యక్రమంపై విద్యార్థులకు తెలియజేస్తారు. ● 6న పాఠశాలలో పాత దస్త్రాలు, పాడైన ఫర్నీచర్, ఉపయోగపడని పరికరాలు, సామగ్రిని పాఠశాల నుంచి తొలగించడం. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు. ● 7న పాఠశాల తరగతి గదుల అలంకరణ, పాఠశాల రికార్డులు, పిల్లల పుస్తకాలకు అట్టలువేసే కార్యక్రమం ● 8న పాఠశాల స్థాయిలో పిల్లలకు స్వచ్ఛవిద్యాలయపై వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, వకృత్త్వం, ఆటల పాటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం. ● 11న పాఠశాల సముదాయ స్థాయిలో విద్యార్థులకు (పాఠశాలస్థాయిలో గెలుపొందినవారికి) పోటీలు నిర్వహణ. బహుమతులు ప్రదానం. ● 12న విద్యాలయ ప్రాంగణంలో ఉన్న మరుగుదొడ్ల పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెచ్చుకోవడం, రన్నింగ్ వాటర్ సదుపాయం లేనిచో దాతల సాయంతో ఏర్పాటు చేసుకోవడం, చేతులు శుభ్రపరిచే దినోత్సవం నిర్వహిస్తారు. ● 13న మండల స్థాయిలో విద్యార్థులకు (సముదాయ స్థాయిలో గెలుపొందిన వారికి) వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం, ఆటల, పాటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ● 14న విద్యాలయంలో స్వచ్ఛత కోసం జరిగిన కార్యక్రమాలు ఫొటో ప్రదర్శన, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులను ఆహ్వానించడం. ● 15న మండల స్థాయిలో గెలుపొందిన వారికి జిల్లాస్థాయిలో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది.

ఎదురుచూపులు ...నిధులొస్తాయని

(మొదటి పేజీ తరువాయి) మోక్షం కలగడంలేదు.

ప్రతిపాదిత రహదారులివీ..: జిల్లాలో కురుపాం, పార్వతీపురం, సాలూరు నియోజకవర్గాల్లో రహదారుల అభివృద్ధి పనులను ప్రతిపాదించారు. ఇందులో అధికశాతం ఇప్పటికే ఉన్న రహదారులను విస్తరించడానికే ప్రాధాన్యమిచ్చారు. తోటపల్లి - గుణుపురం, ఎల్విన్‌పేట - రామన్నగూడ, దేరువాడ - బీరుపాడు, ఎర్రసామంతవలస - లచ్చిరాజుపేట, పార్వతీపురం-కొరాపుట్ రహదారిలో వీరభద్రపురం వరకు రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు ప్రతిపాదించారు.

● సాలూరు నియోజకవర్గంలో కొండలపైకి వెళ్లే రహదారులను అనుసంధానించేందుకు ఐదు వంతెనలు నిర్మాణానికి ప్రతిపాదించారు. వీటిని ఐటీడీఏ, పోలీసు యంత్రాంగాలు సంయుక్తంగా గుర్తించాయి. అన్ని ఇంజనీరింగు శాఖలకు ప్రతిపాదనల్లో భాగస్వామ్యం కల్పించారు.

కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో..: రహదారుల పనులను కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి, ఆ ప్రమాణాల్లో నిర్వహించాలని కేంద్ర హోం మంత్రిత్వశాఖ భావిస్తోంది. ఇందుకు అనుగుణంగా పోలీసు ఉన్నతాధికారులు కూడా రభశాఖాధికారులకు సూచనలు జారీచేశారు. తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న రహదారుల పనులను అదనపు డైరక్టరు జనరల్ స్థాయి ఉన్నతాధికారి పర్యవేక్షిస్తున్నట్లు ర.భ.శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ పనులు నిర్వహణకు ఎన్ని నిధులైన ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

డీపీఆర్ సిద్ధం చేస్తున్నాం..

తీవ్రవాద ప్రభావిత ప్రాంత అభివృద్ధికి కేటాయించిన నిధులతో చేపట్టాల్సిన పనులకు సంబంధించి సవివర పథక నివేదిక(డీపీఆర్)ను సిద్ధం చేస్తున్నాం. ఈ నివేదికను రాష్ట్ర హోంశాఖ అధికారుల ద్వారా కేంద్ర హోం శాఖకు చేరుతుంది. అక్కడ పరిశీలన పూర్తయిన తర్వాత గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖకు వెళుతుంది.. అక్కడ నుంచి మంజూరులు వస్తాయి. ఈమొత్తం ప్రక్రియ పూర్తయ్యేందుకు మూడు నుంచి ఆరు నెలలు సమయం పట్టవచ్చు. ఏజెన్సీ ప్రాంతాల్లో చేసిన పనులు కచ్చితంగా, అభివృద్ధి సూచికలుగా ఉండేలా ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం.

- ఆనంద్‌కుమార్, కార్యనిర్వహక ఇంజినీరు, ర.భ.శాఖ, పార్వతీపురం

వ్యాపారం లేదు...!

● ఖరీఫ్‌లో డీలా పడ్డ ఎరువుల అమ్మకాలు
● వ్యాపారానికి ముందుకొచ్చినవి 29 సొసైటీలే..

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా (పీఏసీఎస్‌లు) ఎరువుల వ్యాపారం సన్నగిల్లుతోంది. గ్రోమోర్ కేంద్రాల దాటికి సొసైటీలు నిలదొక్కుకునే పరిస్థితి లేకుండా పోతోంది. దీంతో ఈ ఏడాది ఎరువుల వ్యాపారం పూర్తిగా పడిపోయింది. ప్రైవేటు వ్యాపారుల దాటికి తట్టుకోలేక విత్తనాల వ్యాపారానికి ఇప్పటికే గండి పడింది. ఉన్న ఎరువుల వ్యాపారం లేకపోతే సంఘాల మనుగడకు ముప్పు వాటిల్లనుంది.

జిల్లాలో పీఏసీఎస్‌లకు ఇటీవల కాలంలో ఎరువుల వ్యాపారమే పెద్దదిక్కుగా మారింది. దీంతో అన్ని సంఘాలకు భాగస్వామ్యం కల్పించారు. గడిచిన సంవత్సరాల్లో ఏడాదికి రూ.20 కోట్ల వరకు వ్యాపారం జరుగుతూ వస్తోంది. 2016-17 నుంచి మన గ్రోమోర్ ఈ రంగంలోకి అడుగు పెట్టింది. దీంతో సొసైటీల్లో వ్యాపారంపై ప్రభావాన్ని చూపింది. సగానికిపైగా ఆదాయం కోల్పోయేలా దెబ్బతీశాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు రూ.2 కోట్లు మాత్రమే విక్రయాలు జరిగాయి. సొసైటీల్లో 2016-17లో వ్యాపారానికి సంబంధించి పాత బకాయిలు రూ.3.98కోట్లు ఉన్నాయి. వీటికి తగిన నిల్వలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. వ్యాపారం జరగక ఉన్న నిల్వల పరిస్థితి ఏమిటోనన్నదానిపై సొసైటీలు మల్లగుల్లాలు పడుతున్నాయి.

సొసైటీల్లో గడిచిన సంవత్సరాల్లో ఎరువుల అమ్మకాల పరిస్థితి ఇలా..

సంవత్సరం	సంఘాలు	అమ్మిన ఎరువులు (మెట్రిక్ టన్నుల్లో)	జరిగిన వ్యాపారం (రూ.కోట్లలో)
2014-15	90	28,669..20	25.78
2015-16	85	21,043.30	21.10
2016-17	84	10,610.95	11.51
2017-18	29	6,43.00	2.01

2,037 టన్నుల సరఫరా

జిల్లాలో 95 సంఘాలు ఉన్నాయి. వీటిలో జులై నెలాఖరు నాటికి 2,037 మెట్రిక్‌టన్నుల ఎరువులు సంఘాలకు మార్క్‌ఫెడ్ ద్వారా అందించారు. 58 సొసైటీలు వ్యాపారానికి దూరమయ్యాయి. ఎరువులు విడిపించలేదు. 29 మాత్రమే వ్యాపారాన్ని చేపట్టాయి. కేవలం 643 మెట్రిక్‌టన్నుల ఎరువులను అమ్మకాలు చేశాయి. గడిచిన సంవత్సరాలతో పోల్చితే అమ్మకాలు వేలసంఖ్య నుంచి వందలసంఖ్యలకు పడిపోయాయంటే గ్రోమోర్ కేంద్రాల ప్రభావం ఏమేరకు ఉందో అర్థమవుతుంది. ఖరీఫ్ ముందుగా జిల్లాలో ఇఫ్కో నిర్వహించిన సమావేశంలో సంఘాలు ఇదే సమస్యను ప్రస్తావించాయి. సొసైటీలు వ్యాపారానికి డీసీసీబీ బ్యాంకుగ్యారంటీ కింద జొన్నాడ పీఏసీఎస్‌లో రూ.20లక్షలు, గజపతినగరంలో రూ.30లక్షలు, బొబ్బిలి, శివిని రూ.20లక్షలు, జొన్నవలస రూ.15లక్షలు చొప్పున అందించింది. అమ్మకాలు లేనందున సొసైటీలు చేతులెత్తుస్తున్నాయి.

కారణాలివే...

● మన గ్రోమోర్ కేంద్రాలు క్షేత్రస్థాయిలో సంఘాలను దెబ్బదీస్తున్నాయి. ప్రైవేటు వ్యాపారుల ద్వారా అమ్మకాలకు ప్రాధాన్యతిస్తున్నాయి.

● సొసైటీల్లో ఇఫ్కో బ్రాండ్ మాత్రమే ఎరువులు అధికంగా ఉంటున్నాయి. క్రిబ్‌కో, కోరమాండల్ రకాలు అంతంతమాత్రంగా వస్తున్నాయి. మన గ్రోమోర్ కేంద్రాల ద్వారా అన్ని రకాల ఎరువుల తోపాటు రైతులు మొగ్గుచూపుతున్న నాగార్జున ఎరువులు అందుబాటులో ఉంటున్నాయి.



బొబ్బిలి మండలం చింతాడ సొసైటీలో గోదాములో ఎరువుల నిల్వలు

● సొసైటీ మొత్తాలకే, కొన్ని సందర్భాల్లో తక్కువకే గ్రోమోర్ ఎరువులు విక్రయించడంతో రైతులు వాటికే మొగ్గుచూపుతున్నారు. సొసైటీల్లో ధరల్లో వ్యత్యాసం లేకపోవడంతో రైతుల్లో ఎక్కడైనా కొనుగోలు చేయవచ్చన్న భావన ఉంది. సొసైటీలోల నిల్వలు తగ్గితే వ్యాపారాలు ధరలుపెంచే అవకాశముందన్న అభిప్రాయం నెలకొంది.

● ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా లేకపోవడం ఓ కారణం. ఇప్పటికే జిల్లాలో 20 మండలాల్లో వర్షపాతం లోటు కనిపిస్తుంది. 27వేల హెక్టార్లకే వరినాట్లు పడినట్లు వ్యవసాయశాఖ గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు కొనుగోలుకు ఆసక్తి చూపని పరిస్థితి ఉంది.

నిల్వలు అందుబాటులో ఉంచాం

నిల్వలు సొసైట్లో అందుబాటులో ఉంచాం. నిల్వలు లేకపోతే ప్రైవేటు వ్యాపారులు ధరలు పెంచే అవకాశముంది. ధరలు నియంత్రించాలనే దృష్టితో పెట్టడం జరిగింది. గతంతో ఇలా ప్రైవేటు వ్యాపారులు సొమ్ముచేసుకుంటున్నారు. ఇది రైతుల శ్రేయస్సు కోసం పెట్టినవి. రైతులు వినియోగించుకోకపోతే భవిష్యత్తులో నష్టపోయేది రైతులే.

- జనార్ధన్, సీఈవో, జిల్లా కేంద్రసహకార బ్యాంకు

పబ్బం గడిపేస్తున్నారు!

(మొదటి పేజీ తరువాయి) అంతా కూర్చుని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది. పనులన్నీ చకచకా సాగడానికి ఆస్కారముంటుంది. అలాగే ప్రస్తుతం అమ్మవారి దేవాలయం తరపున రోజుకి 200 మందికి భోజనాలు పెడుతున్నారు. ఆ సంఖ్యని 500 మందికి పెంచాలన్న ప్రతిపాదన ఉన్నా నిర్ణయం తీసుకునేవారు కరవయ్యారు. పైగా పైడితల్లి అమ్మవారి ఆలయ విస్తరణ, అభివృద్ధిపై కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు ఎప్పటికప్పుడు దిశానిర్దేశం చేస్తున్నా ధర్మకర్తల మండలి ఉంటే ఆయన చెప్పింది చెప్పినట్లు ముందుకు తీసుకెళ్లడానికి ఆస్కారముంటుంది. ఇంత కీలకమైన ధర్మకర్తల మండలి గత అయిదేళ్లుగా(2012 నుంచి) నియమితం కాలేదంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. ఆఖరికి తెదేపా అధికారంలోకి వచ్చిన తరువాతైనా నియమిస్తారనుకుంటే పట్టాలెక్కలేదు.

జీవో ఇచ్చినా నిలిపేశారు

గతేడాది జులై 23వ తేదీన పూసపాటి అశోక్‌గజపతిరాజు ఛైర్మన్‌గా మరో 9 మంది సభ్యుల పేర్లతో ధర్మకర్తల మండలిని నియమిస్తూ ప్రభుత్వం జీవో నెం.776 విడుదల చేసింది. కొద్దిరోజుల్లోనే ప్రమాణ స్వీకారం ఉంటుందన్నారు. అయితే ఆ జాబితాలో తమవారి పేర్లు లేవన్న కారణాన్ని సాకుగా చూపిస్తూ కొందరు నేతలు దాన్ని నిలిపేసినట్లుగా వార్తలొచ్చాయి. తరువాత జాబితా తీసుకుని సదరు సభ్యులంతా కేంద్రమంత్రి అశోక్ వరకూ వెళ్లినా విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత చూసుకుంటారంటూ బదులిచ్చినట్లుగా సమాచారం. అక్కడితో నాటి నుంచి దానిపై ఎవరూ మాట్లాడిన దాఖలాలు లేవు. గత పండగకి ముందు సైతం తాత్కాలికంగా ఉత్సవ కమిటీని నియమించి అంతా చేతులు దులిపేసుకున్నారు. నిర్ణీత సమయంలోగా ప్రమాణస్వీకారం చేయించకపోవడంతో ధర్మకర్తల మండలి జీవో రద్దయిపోయినట్లుగా చెబుతున్నారు. పోనీ కొత్తగా కమిటీని ప్రకటిస్తారా అంటే అదీ చేయలేదు. తాజాగా ఈ ఏడాది అక్టోబర్ 2వ తేదీన తోలేళ్ల ఉత్సవం, 3వ తేదీన సిరిమానోత్సవం జరపనున్నట్లుగా ప్రకటించడంతో మరోసారి పాలకమండలి అంశం తెరపైకి వచ్చింది. ఈ సారైనా నియమిస్తారా లేకపోతే ఎప్పట్లాగే వ్యక్తిగత అజెండాలతో దాన్ని మూలకు చేర్చేసి తాత్కాలికంగా ఉత్సవ కమిటీ ప్రకటించేసి వదిలేస్తారా అన్న విషయంపై సర్వత్రా చర్చ సాగుతోంది. ప్రస్తుతం ఈ విషయంపై కేంద్రమంత్రి అశోక్ పూనుకుంటే తప్ప కమిటీ ఏర్పాటు సాధ్యం కాదన్నది వాస్తవం..

దత్తత ప్రక్రియ సులభతరం

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకొని అల్లారుముద్దుగా పెంచుతున్న తల్లిదండ్రులను చూస్తుంటే కన్న ప్రేమ కంటే పెంచుకున్న ప్రేమే గొప్పదనిపిస్తుందని ఐసీడీఎస్ పీడీ ఏఈ రాబర్ట్సు అన్నారు. శనివారం స్థానిక శిశుగృహలో ఉన్న నాలుగు నెలల చిన్నారిని అనంతపురం జిల్లాకు చెందిన సంతోష్ కృష్ణారావు, లీలా దంపతులకు చట్టప్రకారం ఆయన దత్తత ఇచ్చారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ దత్తత ప్రక్రియను అంతర్జాల విధానంలో సులభతరం చేయడమైందన్నారు. 24 మంది పిల్లలను దత్తత ఇవ్వడం జరిగిందన్నారు. ఏపీడీ ఎన్.ఉషారాణి, డీసీపీవో బీహెచ్.లక్ష్మి , ఈవో ఎన్.సుజాత, అర్బన్ ఐసీడీఎస్ పీవో ఎం.శ్రీదేవి, నోడల్ అధికారి బి.తవిటినాయుడు, డీసీపీయూ పీవో ఎస్.చిట్టిబాబు, సామాజిక కార్యకర్త స్వామినాయుడు పాల్గొన్నారు.



చిన్నారిని అప్పగిస్తున్న పీడీ రాబర్ట్సు

తల్లిదండ్రుల ప్రేమకూ నోచుకోలేదు!

☛ తాతయ్య, నాన్నమ్మల వద్దే పెరుగుతున్న రూప, ఆమె తమ్ముడు ఉపేంద్ర
☛ రూప మరణంతో అలముకున్న విషాదం

తగరపువలస, న్యూస్‌టుడే: తనను ప్రేమించడంలేదంటూ ఓ యువకుడు కిరోసిన్ పోసి నిప్పంటించిన ఘటనలో ప్రాణాలు కోల్పోయిన పొట్నూరు రూప కుటుంబం విషాద సంద్రంలో మునిగిపోయింది. రూప తల్లిదండ్రులు ఆమె చిన్నప్పుడే విడిపోయారు. తల్లి ఎక్కడికో వెళ్లిపోయింది. తండ్రి మరో వివాహం చేసుకున్నాడు. అనుకోని పరిణామాలతో స్వగ్రామంలోనే వేరు కాపురం ఉంటున్నాడు. దీంతో పొట్నూరు రూప, ఆమె తమ్ముడు ఉపేంద్రలు తల్లిదండ్రులు బతికున్నా వారి అప్యాయతలకు దూరమయ్యారు. కన్నవారులేని లోటును తెలియకుండా తాతయ్య, నాన్నమ్మలు ఎల్లయ్య, అప్పచ్చమ్మ అపురూపంగా పెంచారు. ఉన్న కాస్త పొలం చూసుకుంటూ పిల్లలను చదివించారు. రూప ప్రస్తుతం తగరపువలస బాసర కళాశాలలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతోంది. ఉపేంద్ర తాటితూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదవుతున్నాడు. తాతా, నాన్నమ్మ, పిన్ని, చిన్నాన్న(తండ్రి తమ్ముడు)తో కలిసి తగరపువలస దగ్గరున్న టి.నగరపాలెం కొత్తూరులో వీరు నివాసముంటుటున్నారు. రూప చలాకీగా, అందరితో కలిసిమెలిసి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.



ఘటనాస్థలిని పరిశీలిస్తున్న ఏసీపీ మోహనరావు, సీఐ బాలసూర్యారావు

బిల్లు దాచుకోండి.. డబ్బులొస్తాయ్..

- కూరగాయల విత్తనాలకు 50 శాతం తిరిగి చెల్లించనున్న ఉద్యానశాఖ
- రైతులు బిల్లులు సమర్పిస్తే నేరుగా ఖాతాలో సొమ్ము
- జిల్లావ్యాప్తంగా 600 హెక్టార్లకు అవకాశం

న్యూస్‌టుడే, విజయనగరం వ్యవసాయ విభాగం



కూరగాయల రైతులు విత్తనాల కోసం చేసే ఖర్చులో 50 శాతం తిరిగిచ్చేందుకు ఉద్యానశాఖ సిద్ధంగా ఉంది. కాకపోతే జిల్లావ్యాప్తంగా 600 హెక్టార్ల వరకే ఈ అవకాశం ఉంది. అందుకే ముందుగా దరఖాస్తు చేసుకున్న రైతులకే తిరిగి సొమ్ములు పొందే అవకాశం ఉంది. రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద బెండ, టమాటా, కాలిఫ్లవర్, ఉల్లి, కాకర, ఆనబ, క్యాప్సికం, ములగ ఇలా ఏ కూరగాయలు పండించే రైతులైనా విత్తనాల్లో రాయితీ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. సొంత భూమి, నీటివసతి ఉన్న కూరగాయల రైతులు విత్తనాలు కొనుక్కుని పొలంలో నాటుకున్న తరువాత ఆ బిల్లుతో సహా ఆధార్, రేషన్, బ్యాంకు ఖాతా, భూమి వివరాల జిరాక్సులు సమర్పిస్తూ సంబంధిత ఉద్యానశాఖ అధికారి లేదా ఎంపీఈవోకి దరఖాస్తు చేసుకోవాలి. అనంతరం పొలంలో నిజంగా కూరగాయలు వేసుకున్నారా లేదా అన్నది అధికారులు పరిశీలించి ఏడీ కార్యాలయానికి పంపిస్తే అక్కడి నుంచి రాష్ట్ర కమిషనర్‌కు సిఫార్సు చేస్తారు. అనంతరం నేరుగా రైతు ఖాతాలో విత్తనాలకు ఖర్చయిన దాంట్లో 50 శాతం వరకూ సొమ్ము పడుతుంది. ఒక్కో రైతు రెండు హెక్టార్ల వరకూ దరఖాస్తు చేసుకోవచ్చు. గరిష్ఠంగా ఒక్కో రైతుకి రూ. 3,000 వరకూ ఇస్తారు.

లక్ష్యం మరింత పెంచితే మేలు : జిల్లాలో దాదాపు 6,500 హెక్టార్లలో వివిధ రకాల కూరగాయలు పండిస్తున్నారు. 2008-09 నుంచి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం అమల్లో ఉన్నా చాలామంది కూరగాయల రైతులకు విత్తన రాయితీపై అవగాహన ఉండడం లేదు. ఎక్కువమంది బిల్లుని పోగొట్టుకుని రాయితీకి దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. మరికొందరైతే భూమికి సంబంధించిన పత్రాల్లో వారి పేర్లు లేకపోవడంతో పథకానికి దూరమవుతున్నారు. గతేడాది జిల్లావ్యాప్తంగా 571 హెక్టార్ల రైతులకు విత్తన రాయితీకి అవకాశం కల్పిస్తే కేవలం 541 హెక్టార్ల వరకూ మాత్రమే దరఖాస్తులొచ్చాయి. అనుకున్న లక్ష్యం మేరకు కూడా ఏటా చేరకపోవడంతో ప్రభుత్వం సైతం రాయితీ ఎక్కువమందికి ఇవ్వడానికి ముందుకు రావడం లేదు. ఈ కారణంగానే ఈ ఏడాది కేవలం 600 హెక్టార్లకు మాత్రమే అవకాశం కల్పించినట్లుగా తెలుస్తుంది. గజపతినగరం సహాయ సంచాలకుల కార్యాలయం పరిధిలో 200 హెక్టార్లకు, బొబ్బిలి సహాయ సంచాలకుల పరిధిలో మరో 400 హెక్టార్లకు లక్ష్యం విధించారు. జిల్లాలో కూరగాయల రైతులకు బాగా అవగాహన కల్పిస్తే ఎక్కువమంది ముందుకొస్తారు. తద్వారా మరో నిధులతోనైనా ఈ పథకాన్ని మరింతమందికి విస్తరించొచ్చు.

విస్తృత ప్రచారం కల్పిస్తున్నాం: రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద కూరగాయల రైతులకు విత్తనాల ఖర్చులో 50 శాతం సొమ్ము తిరిగి ఇచ్చే అవకాశముంది. రైతులకు అవగాహన కోసం విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నాం. విత్తనాల బిల్లుల్ని సమర్పిస్తేనే రాయితీ ఇవ్వడానికి వీలుంటుంది. అందుకే అందరూ వాటిని జాగ్రత్త పెట్టుకోవాలి.

– పి.లక్ష్మీనారాయణ, ఉప సంచాలకులు, జిల్లా ఉద్యానశాఖ

సువర్ణముఖి నదికి వరదనీరు



సీతానగరం, న్యూస్‌టుడే: ఇటీవల వరకూవర్షాభావ పరిస్థితులతో ఎడారి తలపించిన సువర్ణముఖి నదికి ఎట్టకేలకు వరద నీరు వచ్చి చేరింది. అల్పపీడన ప్రభావంతో రెండు రోజులుగా అడపాదడపా వర్షాలు కురుస్తుండటంతో శనివారం నది జలకళతో కనిపించింది. వరి ఉభాలపై ఆశలు వదులుకున్న తరుణంలో వర్షాలు కురవడంతో పాటు నది నిండుగా ప్రవహిస్తుండటంతో రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఈ నదిపై ఉన్న సీతానగరం, పెదంకలాం ఆనకట్టల పరిధిలోని ఆయుకట్టుతో పాటు గొట్టపుబావుల కింద భూముల్లో వరినాట్లు పూర్తి చేసేందుకు రైతులు సమాయత్తమవుతున్నారు.

ధ్వంసం చేసిన విగ్రహం నిమజ్జనం



ధ్వంసం చేసిన విగ్రహాన్ని నిమజ్జనం చేసే ముందు గీతాలను ఆలపిస్తున్న హరికథకులు

విజయనగరం కంటోన్మెంట్/పూసపాటిరేగ, న్యూస్‌టుడే: విజయనగరంలోని గాంధీ పార్కులో గత నెలలో అగంతకులు ధ్వంసం చేసిన ఆదిభట్ల నారాయణదాసు విగ్రహాన్ని శనివారం హరికథకులు, కళాకారుల, పట్టణ ప్రముఖుల నడుమ నిమజ్జన కార్యక్రమం జరిగింది. నారాయణదాసు కుటుంబ సభ్యులు, హరికథకులు, సాహితీవేత్తలు ధ్వంసమైన నారాయణదాసు విగ్రహాన్ని ఊరేగింపుగా పూసపాటిరేగ మండలం కోనాడ సముద్ర సంగమంలో నిమజ్జనం చేశారు. అంతకుముందు నారాయణదాసు విగ్రహానికి అభిషేకాలు అనంతరం సంప్రదాయ పద్ధతిలో పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో నారాయణదాసు మనుమరాలు కామేశ్వరమ్మ, మునిమనుమడు ఆనందనారాయణదాసు, ఆదిభట్ల నారాయణదాసు ఆరాధనోత్సవ సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎ.గోపాలరావు, సంఘం ప్రతినిధులు, ఆదిభట్ల కళాపీఠం వ్యవస్థాపకురాలు, సినీ నటి పి.కల్యాణి, కాళ్ల నిర్మల, కామేశ్వర్రావు పాల్గొన్నారు. అంతకుముందు విజయనగరంలోని గాంధీ పార్కులో నూతనంగా ప్రతిష్ఠించిన ఆదిభట్ల విగ్రహాన్ని ఎస్పీ పాలరాజు సందర్శించి నివాళర్పించారు.

స్టాఫ్‌నర్సు ఉద్యోగాలకు ముఖాముఖి

21 ఖాళీల భర్తీ ప్రక్రియ ప్రారంభం

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని 21 స్టాఫ్ నర్సుల ఖాళీలను భర్తీచేయడానికి వీలుగా శనివారం అభ్యర్థుల ఎంపికలు నిర్వహించారు. ఐటీడీఏ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని పీవో లక్ష్మీశ నిర్వహించగా జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పద్మజ, సామాజిక ఆసుపత్రుల జిల్లా సమన్వయాధికారి డాక్టర్ ఉషశ్రీ, పార్వతీపురం ప్రాంతీయ ఆసుపత్రి ప్రధానవైద్యాధికారి తరపున డాక్టర్ డి.వెంకటరావు ఎంపిక కమిటీ సభ్యులుగా హాజరయ్యారు. అభ్యర్థులకు ముఖాముఖీ నిర్వహించారు. మొత్తం 21 పోస్టులకు గాను 84 మంది అభ్యర్థినులు హాజరయ్యారు. వీరిలో ప్రతిభ ఆధారంగా ఎంపిక నిర్వహించి, వెంటనే ఫలితాలను వెల్లడించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐటీడీఏ పీవో లక్ష్మీశ తెలిపారు.



అభ్యర్థికి మౌఖిక పరీక్ష నిర్వహిస్తున్న ఐటీడీఏ పీవో లక్ష్మీశ, వైద్యఆరోగ్యశాఖ అధికారులు